TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

తెలంగాణ
# శాసనసభ
ఎడిటర్ పి. రాజేష్
తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను...

తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవం కలిగిన అభ్యర్థులు కావలెను..

తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక నెట్వర్క్ ఇంచార్జ్
పి.వెంకటేష్
9949360937,9100900931

Published from Hyderabad, Rangareddy, Nalgonda, Mahabubnagar, Khammam సంపుటి : 2 సంచిక : 76 పేజీలు : 8 గురువారం 15 ఆగస్టు 2024 వెల : 4/-



## 50 వేల కోట్ల అప్పులా...

- మార్పు అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఎప్పుడూ లేని విధంగా రికార్డు స్థాయిలో 8 నెలల్లోనే 50 వేల కోట్ల అప్పు చేయటమేనా
- ఒక్క కొత్త ప్రాజెక్ట్ కూడా లేకుండా రూ. 50 వేల కోట్ల రూపాయలు అప్పు తేవాల్సిన అవసరమెమొచ్చింద
- రాష్ట్ర సంపద పెంచిన బీఆర్ఎస్ పై అప్పులు, అప్పులు అంటూ తప్పుడు ప్రచారం చేశారు
- అపోహలు, అర్థ సత్యాలను ప్రచారం చేసి జనాన్ని తప్పుదోవ పట్టించారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన

# అప్పటి వరకు మౌనమేనా?




- గత కొన్ని నెలలుగా కేసీఆర్ సైలెంట్‌గా ఉండడం రాజకీయాల్లో హాట్ టాపిక్
- పార్లమెంట్ ఎన్నికల ప్రచారం మినహాయిస్తే ఎలాంటి కార్యక్రమాలలో ఆయన పాల్గొనలేదు
- కుమార్తె కల్వకుంట్ల కవితకు బెయిల్ వస్తే తప్ప కేసీఆర్ పొలిటికల్ స్క్రీన్‌పై మళ్లీ యాక్టివ్ కనిపించే ఛాన్స్ లేదని తెలుస్తోంది
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాట్లాడినా వార్తే?. మౌనంగా ఉన్నా వార్తే
- ఉద్యమ సమయం నుంచి ఇప్పటి వరకు అదే పంథాను కొనసాగిస్తున్నారు కేసీఆర్

హైదరాబాద్

గులాబీ బాస్ కేసీఆర్ గత కొన్ని నెలలుగా సైలెంట్‌గా ఉండడం రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. పార్లమెంట్ ఎన్నికల ప్రచారం మినహాయిస్తే ఎలాంటి కార్యక్రమాలలో ఆయన పాల్గొనలేదు. కేసీఆర్.. మరికొన్ని రోజుల పాటు సైలెంట్‌గానే ఉండే అవకాశం కనిపిస్తోంది. కుమార్తె కల్వకుంట్ల కవితకు బెయిల్ వస్తే తప్ప కేసీఆర్ పొలిటికల్ స్క్రీన్‌పై మళ్లీ యాక్టివ్ కనిపించే ఛాన్స్ లేదని తెలుస్తోంది.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాట్లాడినా వార్తే?. మౌనంగా ఉన్నా వార్తే. ఉద్యమ సమయం నుంచి ఇప్పటి వరకు అదే పంథాను కొనసాగిస్తున్నారు కేసీఆర్. తెలంగాణ ఉద్యమం సాగిన 12 ఏళ్ల పాటు కేసీఆర్ సైలెంట్‌గా ఉంటే వ్యూహాత్మక మౌనం అంటూ పెద్ద ఎత్తున వార్తలు వచ్చేవి.తెలంగాణలో రెండు విడతలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు కూడా అవసరమనుకుంటే తప్ప మీడియా ముందుకు వచ్చేందుకు కేసీఆర్ పెద్దగా ఆసక్తి చూపలేదు. అందుకే కేసీఆర్ మీడియా సమావేశాలను ఏర్పాటు చేసినా? బహిరంగ సభలో - మిగతా3లో

# నేడే మూడో విడత రుణమాఫీ

- కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ చేస్తోంది.
- ఖమ్మం జిల్లా వైరాలో రుణమాఫీకి సంబంధించిన కార్యక్రమాన్ని ప్రారంభించనున్న సీఎం
- దీంతో రూ.1.50లక్షల నుంచి రూ.2 లక్షల వరకు రుణమాఫీకి సంబంధించిన నగదు రైతుల ఖాతాల్లో జమ కానుంది
- జూలై 15వ తేదీన రుణమాఫీ జీఓ జారీ చేసిన ప్రభుత్వం..



హైదరాబాద్

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం రైతులకు మూడో విడత రుణమాఫీకి సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టనున్నారు. ఈ మేరకు ఖమ్మం జిల్లా వైరాలో రుణమాఫీకి సంబంధించిన కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించనున్నారు. దీంతో రూ.1.50లక్షల నుంచి రూ.2 లక్షల వరకు రుణమాఫీకి సంబంధించిన నగదు రైతుల ఖాతాల్లో - మిగతా3లో



## ఏపీ, తెలంగాణ సహా ఆ రాష్ట్రాలకు వర్ష సూచన

- రానున్న 24 గంటల్లో 17 రాష్ట్రాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపిన ఐఎండీ
- ఢిల్లీలో ఇవాళ, రేపు కూడా భారీ వర్షాలు
- ఆగస్టు 18వరకూ హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ లలో భారీ వర్షాలు

# అధికారం... ప్రదానం

హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. పాలనలో తనదైన శైలిని చూపుతున్నారు. మంత్రి పదవి కూడా చేపట్టకుండా సీఎం పదవి దక్కించుకున్న రేవంత్.. ఇటు ప్రజల్లో.. అటు అధిష్టానం దృష్టిలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మామీలు అమలు చేస్తూ.. ప్రజలకు దగ్గరవుతున్నారు. రుణమాఫీతో రైతులకు మరింత దగ్గరయ్యారు. ఫ్రీ బస్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ కారణంగా మహిళల మన్ననలు అందుకున్నారు. ఇక ప్రతిపక్ష బీఆర్ఎస్‌ను దెబ్బతీసేందుకు వ్యూహాత్మకంగా ఆపరేషన్ ఆకర్ష్ చేపడుతున్నారు. ఇక్కడ కూడా ప్రజల నుంచి వ్యతిరేకత రాకుండా జాగ్రత్త పడుతున్నారు. ప్రభుత్వాన్ని కూలుస్తామన్నందుకే చేరికలను ప్రోత్సహిస్తున్నట్లు చెబుతున్నారు. ఇలా ఆపరేషన్ ఆకర్ష్‌లో మొదట కాంగ్రెస్ గూటికి చేరిన ఎమ్మెల్యే దానం నాగేందర్. బీఆర్ఎస్ టికెట్‌పై ఖైరతాబాద్ నుంచి గెలిచిన దానం.. అధికారం ఎక్కడ ఉంటే.. అక్కడ ఉంటారన్న ముద్ర ఉంది. అందుకే బీఆర్ఎస్ ఓడిపోయి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన - మిగతా3లో



# పెట్టుబడులే లక్ష్యంగా..



- ముగిసిన సీఎం రేవంత్ విదేశీ పర్యటన టూర్
- 30 వేల కోట్ల పెట్టుబడులకు అంగీకారం
- ఆగస్టు 3న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని రాష్ట్ర ప్రతినిధి బృందం అమెరికాకు వెళ్లింది
- వచ్చి రాగానే కోకాపేటలో కొత్త క్యాంపస్‌కి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు.
- హైదరాబాద్ 4.0 సిటీగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్న వివిధ ప్రాజెక్టులకు భారీ స్పందన

హైదరాబాద్

అమెరికా, దక్షిణ కొరియా పర్యటనల తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలో కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. రేవంత్ రెడ్డి అమెరికా, దక్షిణ కొరియా పర్యటన విజయవంతంగా ముగిసిందని శ్రేణులు పెద్ద ఎత్తున విమానాశ్రయానికి చేరుకున్నారు. పెట్టుబడులే లక్ష్యంగా సీఎం విదేశీ పర్యటన సాగగా.. చాలా రోజుల తర్వాత రేవంత్ రెడ్డి హైదరాబాద్ కు చేరుకున్నారు. ఆగస్టు 3న - మిగతా3లో




## ఇజ్రాయెల్‌కు అమెరికా మరోసారి భారీ సాయం

- 20 బిలియన్ డాలర్ల విలువైన ఆయుధ విక్రయాల ఒప్పందానికి యూఎస్ ఆమోదం
- అందులో అనేక ఫైటర్ జెట్లు, 50పైగా ఎఫ్-15 ఫైటర్ జెట్స్, అధిక పేలుడు మోర్టార్లు
- ఈ మేరకు అమెరికా విదేశాంగ శాఖ మంగళవారం ప్రకటన

# కోల్‌కత్తా రేప్ కేసులో విస్తుపోయే నిజాలు

**బెంగాల్ :** కోల్‌కతా రేప్ కేస్.. ఇప్పుడు దేశవ్యాప్తంగా దీని గురించే చర్చించుకుంటున్నారు. చర్చించాలి కూడా.. ఎందుకంటే అత్యంత దారుణమైన ఘటన ఇది. ఓ ట్రైనీ డాక్టర్‌ను అత్యంత అమానుషంగా రేప్ చేసి చంపడం. అమానుషమంటే మామూలుగా కాదు. చిత్రవధ చేసి.. అత్యంత తీవ్రంగా హింసించి చంపడం. అది కూడా హాస్పిటల్‌లోనే ఈ దారుణం జరగడం. ఈ ఘటన ఓ రకంగా మేలుకొలుపు లాంటిది. మనుషుల్లో ఉన్న మృగాళ్ల విషయంలో ఎంత జాగ్రత్తగా ఉండాలో తెలిపే ఘటన ఇది. కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్. ఆగస్టు 9 తెల్లవారుజామున 3 గంటల నుంచి 5 గంటల మధ్య జరిగింది ఈ ఘటన. సెమినార్ హాల్‌లో చదువుకుకొని అక్కడే నిద్రిస్తుంది ఓ ట్రైనీ డాక్టర్. ఆ సమయంలో అటువైపు వచ్చాడు సంజయ్ రాయ్ అనే నరరూప రాక్షసుడు. నిద్రిస్తున్న ఆ ట్రైనీ డాక్టర్‌పై తన ప్రతాపాన్ని చూపాడు. ఆమెను చిత్రవధ చేసి అత్యాచారం చేసి చంపాడు. తెల్లారిన తర్వాత కానీ ఆమె చనిపోయిన విషయాన్ని ఎవరూగుర్తించలేదు. ఈ ఘటన తర్వాత కోల్‌కతా మాత్రమే కాదు. బెంగాల్ మొత్తం అట్టుడికి పోయింది. నాట్ ఓన్లీ బెంగాల్ మొత్తం దేశమే ఈ ఘటన గురించి తెలుసుకొని షాక్ అయ్యింది. మృతురాలి అటాప్సీ రిపోర్ట్ చూస్తే మైండ్ బ్లాక్ అవ్వడం ఖాయం. నాలుగు పేజీల రిపోర్ట్‌లో ఒక్కొక్క లైన్ చదువుతుంటే ఒళ్లు గగుర్పాటుకు గురైందంటున్నారు పోలీసులు. ఒక్కొక్క విషయం చూస్తుంటే అసలు వాడు మనిషేనా? అనిపిస్తుంది. నిజానికి ఇది చెప్పడం భావ్యం కాదు. కానీ మనుషుల్లో పైశాచిక ప్రవర్తన ఎలా ఉంటుందో ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి కాబట్టి చెబుతున్నాం. మృతురాలి మెడ విరిగిపోయింది. కడుపు, పెదవులు, చేతి వేళ్లు, ఎడమ కాలిపై తీవ్ర గాయాలయ్యాయి. ఆమె అరిస్తే ఎక్కడ దొరికిపోతానన్న భయంతో.. ఆమెను గోడకేసి గట్టిగా నొక్కి పట్టి.. ఆమె ముక్కు, గొంతును గట్టిగా బిగించిపట్టుకున్నాడు. ముఖాన్ని గోడకేసి గట్టిగా కొట్టాడు. ఈ టైమ్‌లో ఆమె మొఖంపై కూడా గాయాలయ్యాయి. ఆఖరికి కళ్లపై కూడా గాయాలున్నాయి. ఇక ప్రైవేట్ పార్ట్స్, కళ్లు, గొంతు నుంచి కూడా రక్తస్రావమైంది. ఇవన్నీ చెబుతున్న మాకైతే రక్తం




మరిగిపోతుంది. అసలు వాడు మనిషేనా? అని మీకు అనాలనిపిస్తుందా? ఇంకో దారుణమైన విషయం ఏంటంటే.. ఆమె చనిపోయిన తర్వాత కూడా అత్యాచారం చేసినట్టు ప్రాథమికంగా నిర్ధారించారు. ఇవన్నీ విన్న తర్వాత ఆ అమ్మాయిని ఇంత చిత్రవధ చేసి చంపిన వాడు దొరికితే ఏదో ఒకటి చేయాలనిపిస్తుంది కదా? ఈ విషయాలన్నీ తెలుసుకున్నారు కాబట్టే.. కోల్‌కతాలో రగులుకున్న జ్వాలలు ఇంకా చల్లారడం లేదు. దారుణాలకు పాల్పడింది సంజయ్‌రాయ్ అని ప్రాథమికంగా నిర్ధారించారు పోలీసులు. అయితే ఈ దారుణంలో ఉన్నది రాయ్ ఒక్కడేనా..? లేక ఇంకేవరైనా ఉన్నారా? అనే విషయంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఓ బ్లూ టూత్ హెడ్‌సెట్ కారణంగా సంజయ్ రాయ్ దొరికాడు. హాస్పిటల్‌కు వచ్చేప్పుడు అతని మెడలో ఉన్న బ్లూటూత్ హెడ్‌సెట్.. వెళ్లేప్పుడు లేదు. దీంతో పోలీసులకు అనుమానం వచ్చింది. అతని ఇంటికి వెళ్లి తనిఖీలు చేసిన పోలీసులు రక్తపు మరకలు ఉన్న బట్టలను పిండినట్టు గుర్తించారు. అంతేకాదు అతని షూస్‌పై ఉన్న రక్తపు మరకలు మాత్రం అలానే ఉన్నాయి. ఆ బట్టలు పిండటం కూడా వెంటనే చేయలేదు. ఇంత దారుణం చేశాక ఇంటికి వెళ్లి హాయిగా పడుకున్నాడు. ఆ తర్వాత నిద్రలేచి బట్టలు పిండే సమయానికి పోలీసులు అక్కడికి చేరుకున్నారు. అసలింతకు ఎవరీ సంజయ్ రాయ్? అసలు హాస్పిటల్‌లో అతనికేం పని? సంజయ్ రాయ్ అనేవాడు ఓ కాంట్రాక్ట్ ఎంప్లాయి. అంతకుముందు ట్రాఫిక్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో వాలంటీర్‌గా చేశాడు. ఆ తర్వాత కోల్‌కతా పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో సివిల్ వాలంటీర్‌గా చేశాడు. ఆర్‌జీ కార్ మెడికల్ కాలేజ్ వద్ద ఉన్న పోలీస్ ఔట్‌పోస్ట్‌లో పనిచేసేవాడు. మనోడు రెగ్యులర్ పోలీస్ కాకపోయినా.. పరపతి మాత్రం మామూలుగా లేదని తెలుస్తుంది. ఇదే వాడి పని. ఇక పర్సనల్ విషయానికి వస్తే.. సంజయ్‌కు నాలుగు పెళ్లిళ్లు అయ్యాయి. ముగ్గురు భార్యలు వీడితో వేగలేమని వదిలేశారు. నాలుగో భార్య.. క్యాన్సర్‌తో చనిపోయింది. పోలీసులు అరెస్ట్ చేసి ఇన్వెస్టిగేషన్ స్టార్ట్ చేయగానే మొత్తం కక్కేశాడు. ఈ దారుణానికి పాల్పడింది నేనే.. కావాలంటే ఉరి తీసుకొండి అని చెబుతున్నాడు. అంతేకానీ.. చేసిన పనికి ఏమాత్రం పశ్చాతాపం పడటం లేదు. అంతేకాదు.. విచారణలో భాగంగా అతడి ఫోన్‌ను సీజ్ చేసి పరిశీలించిన పోలీసుల దిమ్మ తిరిగిపోయింది. ఫోన్ నిండా పోర్న్ వీడియోసే ఉన్నాయని గుర్తించారు. అంతేకాదు.. సంజయ్ పెద్ద అని తేల్చారు. సంజయ్ ఏళ్లుగా అక్కడే పని చేస్తున్నాడు. అందరి మధ్య మంచితనం ముసుగేసుకొని చక్కర్లు కొట్టాడు. అతనిలో ఉన్న ఈ మృగవాంఛను ఎవరూ గుర్తించకుండా జాగ్రత్త పడ్డాడు. అదునుచూసి అత్యంత పైశాచికంగా దాడి చేశాడు. ఇలాంటి వారు మన మధ్య కూడా తిరుగుతుంటారు. సో కాస్త జాగ్రత్తగా ఉండటం చాలా మంచిది. ఇక హాస్పిటల్‌లోనే ఇలాంటి ఘటన జరగడం.. అక్కడి సెక్యూరిటీ అంశాలపై కూడా కొత్త డౌట్స్‌ను రేకెత్తించింది. కోల్ కతా లాంటి మహానగరంలో అంతమంది అంటే.. రోగులు, డాక్టర్లు, మెడికల్ కాలేజ్ స్టూడెంట్స్.. ఇలా వందలాది మంది తిరిగే చోటున ఇలాంటి ఘటన జరగడం అత్యంత దారుణమనే చెప్పాలి. పనిచేసే చోట.. ఉండే చోట.. ఎక్కడా రక్షణ లేకపోతే ఎలా అని ప్రశ్నిస్తూ పోరాటం చేస్తున్నారు డాక్టర్లు, నర్సులు. మరి వారికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఒక్క మమతా బెనర్జీ సర్కార్‌కే కాదు.. దేశవ్యాప్తంగా ఉన్న పాలకులందరికీ ఉంది. ఇప్పటికే ఈ కేసు విచారణను సీబీఐకు అప్పగించింది కోల్ కతా హైకోర్టు. మూడు వారాల్లో నివేదిక ఇవ్వాలంది. విచారణ సంగతి పక్కన పెడితే.. ఇలాంటి ఘటన మన మధ్య జరగదన్న గ్యారెంటీ అయితే లేదు. సో.. అమ్మాయిలూ.. ఆల్వేస్ బీ కేర్ ఫుల్.

## వేణుస్వామి అడ్డంగా ఇరుక్కున్నాడే

**హైదరాబాద్:** జ్యోతిష్యం పేరుతో సెలెబ్రిటీలపై ఇష్టమొచ్చినట్టు వ్యాఖ్యలు చేస్తూ ఎల్లప్పుడూ వివాదాల్లో ఉండే వేణు స్వామి, రీసెంట్ నాగ చైతన్య ? శోభిత నిశ్చితార్థం చేసుకున్న సందర్భంగా వారి జాతకం చెప్తూ, మరో మూడేళ్ళలో వీళ్ళు ఒక స్త్రీ కారణంగా విడిపోతారు అంటూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తీవ్రమైన వివాదాలకు దారి తీసింది. ఇంతకు



ఇలాంటి కామెంట్స్ ఆయన ఎన్ని చేసినా కూడా సమస్యల్లో చిక్కుకోలేదు. కానీ ఈసారి మాత్రం వేణు స్వామి కి చాలా పెద్ద దెబ్బ తగిలేలా ఉంది. ఆయనకి మహిళా కమిషన్ నుండి ఉత్తర్వులు వచ్చాయి. కొత్తగా నిశ్చితార్థం చేసుకున్న అమ్మాయి పట్ల అనుచితంగా, ఆమె అనుమతి లేకుండా జాతకం చెప్పడమే కాకుండా, ఆమె మనస్సు నొచ్చుకునేలా అలాంటి వ్యాఖ్యలు ఎందుకు చెప్పారో ఈ నెల 22 వ తారీఖున కమిషన్ కి వచ్చి వివరణ ఇవ్వాలని, లేనిచో చట్టపరమైన చర్యల కోసం ముందుకు పోతాము అంటూ ఉత్తర్వులు జారీ చేసారు. తెలుగు ఫిలిం జర్నలిస్ట్ అసోసియేషన్ రీసెంట్ గానే వేణు స్వామి చేసిన ఈ కామెంట్స్ పై మహిళా కమిషన్ కి ఫిర్యాదు చెయ్యగా, నేడు ఈ కార్యాచరణ జరిగింది. ఒకవేళ వేణు స్వామి కమిషన్ కి హాజరై వివరణ ఇవ్వకపోతే చట్టపరమైన చర్యలకు వాళ్ళు సిద్ధమైతే వేణు స్వామి అరెస్ట్ కాబోతున్నాడా? అంటే అవుననే చెప్పొచ్చు. ఎందుకంటే ఒకరి వ్యక్తిగత జాతకాలు వారి అనుమతి లేకుండా, పబ్లిసిటీ కోసం ఇష్టమొచ్చినట్టు వ్యాఖ్యలు చెయ్యడం ముమ్మాటికీ చట్టరీత్యా నేరమే. ఇకపోతే కాసేపటి క్రితమే వేణు స్వామి ని సమర్థిస్తూ ఆయన సతీమణి వీణ శ్రీవాణి ఒక వీడియో విడుదల చేసిన సంగతి అందరికీ తెలిసిందే. నిన్న మొన్నటి వరకు ఈమెపై సోషల్ మీడియా లో ఉన్న నెటిజెన్స్ కి ఎంతో గౌరవం ఉండేది. ఎందుకంటే ఈమె గొప్ప సంగీత కళాకారిణి. లైవ్ గా ఈమె చేసే సంగీత ప్రదర్శనలకు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది అభిమానులు ఉన్నారు. అంతే కాదు ఈమె అనేక టాలీవుడ్ ప్రీ రిలీజ్ ఈవెంట్స్ లో కూడా లైవ్ మ్యూజిక్ పెర్ఫార్మన్స్ ఇచ్చింది. అందులో పవన్ కళ్యాణ్ ? త్రివిక్రమ్ కాంబినేషన్ లో వచ్చిన అజ్ఞాతవాసి మూవీ ప్రీ రిలీజ్ ఫంక్షన్ కూడా ఉంది. అమాయకంగా కనిపించే ఈమె ఇంత మాట్లాడగలదా అని నేడు ఆమె విడుదల చేసిన వీడియో బైట్ ని చూసి ఆశ్చర్యపోతున్నారు నెటిజెన్స్. ఇదంతా పక్కన పెడితే వేణు స్వామి ఈ ఎన్నికలలో జగన్ ఓడిపోయిన వెంటనే ఇక సెలెబ్రెటీలకు జాతకాలు చెప్పను అంటూ, మళ్ళీ నాగ చైతన్య జాతకం చెప్పాడు. ఇప్పుడు మళ్ళీ ఆయన సెలెబ్రిటీల జోలికి రాను అంటుంటే ఎవ్వరూ నమ్మడం లేదు. ఆయన అసలు మారాడని, ఒక్కసారి ఆయన్ని అరెస్ట్ చేస్తే కానీ బుద్ధి రాదంటూ సోషల్ మీడియా లో నెటిజెన్స్ పెద్ద ఎత్తున పోస్టులు పెడుతున్నారు. మరి వేణు స్వామి అరెస్ట్ అవుతాడా లేదా అనేది చూడాలి

## దువ్వాడ ఎపిసోడ్‌లో రాజకీయ వ్యూహం



**శ్రీకాకుళం :** శ్రీకాకుళం జిల్లాలో ప్రముఖ రాజకీయ కుటుంబాల్లో దువ్వాడ కుటుంబం ఒకటి. వాస్తవానికి దువ్వాడ శ్రీనివాస్ తండ్రివైపు నుంచి ఎవరికీ రాజకీయ నేపథ్యం లేదంటున్నారు. ఆయన తండ్రి సాధారణ రైల్వే ఉద్యోగి. ఇదే సమయంలో ఆయన అత్తింటి వారు తొలి నుంచి రాజకీయాల్లో కొనసాగుతున్నారు. ఇక వాణిని వివాహం చేసుకున్నాకే దువ్వాడ రాజకీయాల్లోకి వచ్చారు. జిల్లాలో కీలక నేత అయిన దివంగత కింజరాపు ఎర్రన్నాయుడి కుటుంబానికి తొలి నుంచి ప్రత్యర్థిగా దువ్వాడ మామ సంపతిరావు రాఘవరావు రాజకీయాలు చేస్తూ వచ్చారు. ఎర్రన్నాయుడు ఎమ్మెల్యేగా పోటీ చేసిన తొలి ఎన్నిక తప్పితే ఆ తర్వాత జరిగిన మూడు ఎన్నికల్లోనూ దువ్వాడ మామ సంపతిరావు రాఘవరావే ఆయనకు ప్రత్యర్థి. ఇక దువ్వాడ వాణి సైతం 2004లో జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేశారు. ఇలా దువ్వాడ కుటుంబం నుంచి ఆయన మామ, భార్య, తప్పితే దువ్వాడ శ్రీనివాసే కింజరాపు కుటుంబానికి రాజకీయ ప్రత్యర్థులుగా పోరాడారు. ఐతే గత ఎన్నికల ముందు టెక్కలి రేసులో దువ్వాడ కుటుంబం నుంచి కాకుండా మరొకరిని పోటీకి దింపాలని వైసీపీ అధిష్టానం భావించిందట? ఇక్కడే అసలు రాజకీయం మొదలై? కుటుంబంలో చిచ్చుకు కారణమైందని చెబుతున్నారు. 2019లో శ్రీకాకుళం ఎంపీగా పోటీ చేసి ఓడిన దువ్వాడ శ్రీనివాస్‌కు ఎమ్మెల్సీగా అవకాశమిచ్చారు ఆ పార్టీ అధినేత జగన్. ఇక 2019లో టెక్కలి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన పేరాడ తిలక్‌ను గత ఎన్నికలకు ఎంపీగా పోటీకి నిలిపారు. దీంతో టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎవరిని నిలపాలని వైసీపీలో చర్చ జరిగిందని చెబుతున్నారు. ఆ సమయంలో దువ్వాడ ఇన్‌చార్జిగా ఉండటం వల్ల? ఆయన భార్య వాణి పోటీ చేయాలని భావించారట. ఐతే దువ్వాడ మాత్రం అప్పటికే తనకు సన్నిహితంగా ఉంటున్న మాధురిని తెరపైకి తేవాలని ప్రతిపాదించారని అంటున్నారు. దీంతో అప్పటివరకు మాధురి పట్ల కాస్త మెతక వైఖరితో వ్యవహరించిన దువ్వాడ వాణికి అనుమానం మొదలైనట్లు చెబుతున్నారు. తన తండ్రి రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తున్న వాణి? భర్త సహకారంతో తన పిల్లలకు ఆ వారసత్వాన్ని అప్పగించాలని భావిస్తే? హఠాత్తుగా వేరే మహిళ తమ కుటుంబంలో చొరబడి ఏకంగా రాజకీయంగా కీలకమవ్వడాన్ని వాణి తట్టుకోలేకపోయారంటున్నారు. దీంతో పార్టీ ప్రతిపాదనకు తన భర్త ఆలోచన తోడైతే? తమ కుటుంబ రాజకీయమే ప్రమాదంలో పడుతుందనే ఆందోళనతో వాణి అప్పటి సీఎం జగన్‌ను కలిసి తానే ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని, అవకాశం ఇవ్వాలని ప్రతిపాదించినట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో దువ్వాడ బదులుగా వేరొకరికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని ఆలోచనలో ఉన్న జగన్? అప్పటికప్పుడు వాణిని ఇన్‌చార్జిగా నియమిస్తున్నట్లు ప్రకటించారంటున్నారు. అధినేత ఆశీస్సులతో ఇన్‌చార్జి బాధ్యతలు స్వీకరించిన వాణి? ఎమ్మెల్యేగా పోటీకి సిద్ధమవగా, ఎన్నికల సమయంలో దువ్వాడ వ్యూహాత్మకంగా పావులు కదిపి టికెట్ సాధించుకున్నారంటున్నారు. దీంతో ఇండిపెండెంట్‌గా పోటీకి దిగాలని వాణి సిద్ధపడగా, కుటుంబ కలహాలు బయటపడితే? ఎన్నికల్లో ప్రభావం చూపుతుందనే ఆలోచన చేసిన ఎమ్మెల్సీ దువ్వాడ తన భార్యకు ఆస్తులను రాసిచ్చి బుజ్జగించినట్లు చెబుతున్నారు. భర్త పేరిట ఉన్న ఆస్తులు, కంపెనీలు తన చేతికి రావడంతో ఎన్నికల సమయంలో శాంతించిన వాణి?. ఎన్నికల ప్రచారంలో మాధురి యాక్టివ్ అవ్వడమే కాకుండా? తానే సర్వం అన్నట్లు ఎలక్షనీరింగ్ చేయడంతో వాణి రగిలిపోయినట్లు చెబుతున్నారు. ఇక ఎన్నికల తర్వాత కూడా టెక్కలి కేంద్రంగా దువ్వాడ, ఆయన స్నేహితురాలు రాజకీయాలు చేయాలని భావించడాన్ని భరించలేకపోయిన వాణి? కుమార్తెలతో కలిసి వివాదానికి దిగినట్లు చెబుతున్నారు. ఎన్నికల ముందు ఆస్తులు రాసిచ్చినా?. రాజకీయంగా పిల్లలకు నష్టం జరగకూడదనే ఉద్దేశంతోనే దువ్వాడ ప్రస్తుతం నివాసం ఉన్న ఇంట్లోకి వెళ్లాలని వాణితోపాటు కుమార్తెలు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. తాము ఆ ఇంట్లో ఉంటే మాధురి అక్కడికి రాదని? ఆ విధంగా తమ కుటుంబ రాజకీయ మనుగడకు ముప్పు లేకుండా కాపాడుకోవాలని వాణి నిర్ణయించినట్లు సమాచారం. ఇదే సమయంలో తాను భర్తను నేరుగా ఢీకొట్టి? ఇన్నాళ్లు తెరచాటుగా కొనసాగిన వ్యవహారాన్ని బయటకు లాగడం ద్వారా దువ్వాడ, ఆయన స్నేహితురాలిని రాజకీయంగా తొక్కేయడమూ వాణి ఆలోచనేనంటున్నారు. అంతిమంగా దువ్వాడ తమ దారికి వస్తే సరేసరి లేదంటే ఆయనను దోషిగా నిలిపి?. రాజకీయంగా దెబ్బతీయడమే వాణి వ్యూహమంటున్నారు. ఇందుకోసం కుటుంబంలో అందరి సహకారం తీసుకున్నట్లు చెబుతున్నారు. మొత్తానికి జడ్పీటీసీ వాణి రాజకీయ వ్యూహంతోనే మొత్తం ఎపిసోడ్‌ను నడిపిందని అంటున్నారు

==================

# విదేశాలకు వందే భారత్

**చెన్నై :** మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైల్వేలో భారీ మార్పులు సంభవించాయి. దాదాపు దేశంలోని ప్రధాన పట్టణాలకు మూడో లైన్ వేయడంతో పాటు గూడ్స్ అండ్ ప్యాసింజర్ లాంటి రైళ్లు ఎక్కడా ఆగకుండా పరుగులు తీస్తున్నాయి. దీంతో ప్రయాణికుల రవాణాతో పాటు వాణిజ్యం కూడా పెరుగుతోంది. రైల్వేలో ఇప్పటికే వందే భారత్ లాంటి అన్ని వసతులతో కూడిన రైళ్లు ప్రధాన పట్టణాలకు పరుగులు తీయడమే కాకుండా.. దగ్గరి, దగ్గరి ప్రాంతాలకు వందే భారత్ మెట్రో వస్తోంది. వీటిని విజయవంతం పరీక్షించిన అధికారులు ప్రధాన పట్టణాల్లో నడిపేందుకు సిద్ధం చేస్తున్నారు. అయితే వీటిని ఎగుమతి చేయాలని భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ నిర్ణయించింది. సమీప భవిష్యత్తులో తన ఆదాయానికి రక్షణ కల్పించుకోవడంతో పాటు రైలు, మెట్రో విభాగం అత్యంత ముఖ్యమైన సహకారాన్ని అందజేస్తుందని అంచనా వేస్తోంది. రాబోయే కొన్నేళ్లలో వందే భారత్, వందే భారత్ మెట్రో రైళ్ల ఎగుమతి ఆర్డర్‌లను పొందాలని కంపెనీ ఆ దిశగా అడుగులు వేస్తోంది. బీఈఎంఎల్ ఛైర్మన్ శంతను రాయ్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, 'మొదట స్వదేశీ వందే భారత్ రైళ్లను ప్రారంభించడమే ప్రాధాన్యత. కానీ వచ్చే ఏడాది, మేము ఎగుమతి విషయంలో ఏదైనా ఆశించాలని అనుకుంటున్నాము. బీఈఎంఎల్ ప్రస్తుతం భారతీయ రైల్వేల కోసం వందే భారత్ స్లీపర్ రైలు సెట్ మొదటి నమూనాను తయారు చేస్తోంది. ఇది రాబోయే నెలల్లో విడుదల అవుతుందని బీఈఎంఎల్ తెలిపింది. మేక్ ఇన్ ఇండియా చొరవను వేగవంతం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నం. ప్రస్తుతం మధ్యప్రాచ్యం, దక్షిణ అమెరికా, ఆసియా ప్రాంతంలో రైలు, మెట్రో ఎగుమతుల కోసం అవకాశాలను అన్వేషిస్తోంది' అని రాయ్ చెప్పారు. వారి టాప్ లైన్‌లో దాదాపు



10% వరకు. వృద్ధిని క్రమబద్ధీకరించడానికి, బీఈఎంఎల్ ఈ ఆర్థిక సంవత్సరంలో తన కార్యకలాపాలను పునర్వ్యవస్థీకరించింది. మైనింగ్, నిర్మాణం, రక్షణ, రైల్వే, మెట్రో అనే మూడు కీలక విభాగాలపై దృష్టి సారించింది. కంపెనీ ఈ విభాగాల్లో 11 వ్యూహాత్మక వ్యాపార యూనిట్లను (ూఃజ) ఏర్పాటు చేసింది, ప్రతి ఒక్కటి అఇూ నేతృత్వంలో ఎక్కువ నిర్ణయాధికారం, కార్యకలాపాలపై మెరుగైన నియంత్రణను కలిగి ఉంటుంది. జూన్ 30, 2024తో ముగిసిన త్రైమాసికంలో బీఈఎంఎల్ ఏకీకృత నికర నష్టం రూ. 70 కోట్లకు తగ్గింది, అయితే కంపెనీ టాప్‌లైన్‌లో 10 శాతం వృద్ధిని సాధించింది. లాభదాయకతకు సంబంధించి, గత సంవత్సరం పని తీరు గత సంవత్సరాల కంటే మెరుగ్గా ఉందని రాయ్ పేర్కొన్నారు. 'ఈ సంవత్సరం, మేము ఎబిటెడ్ వృద్ధికి 13 శాతం వద్ద 100 బేసిస్ పాయింట్లు ఇచ్చాం. సమీప భవిష్యత్తులో 16 శాతం నుంచి 17 శాతానికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాం' అని ఆయన చెప్పారు. బీఈఎంఎల్ దాని భవిష్యత్తు అవకాశాల గురించి ఆశాజనకంగా ఉంది. రైలు, మెట్రో మరియు రక్షణ రంగాల్లో తన లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేస్తోంది.

# ఇజ్రాయెల్‌కు అమెరికా మరోసారి భారీ సాయం

పశ్చిమాసియాలో యుద్ధమేఘాలు కమ్ముకున్న వేళ తాజాగా అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. ఇజ్రాయెల్‌కు 20 బిలియన్ డాలర్ల విలువైన ఆయుధ విక్రయాల ఒప్పందానికి అమెరికా ఆమోదం తెలిపింది. అందులో అనేక ఫైటర్ జెట్లు, 50పైగా ఎఫ్–15 ఫైటర్ జెట్స్, అధునాతన ఎయిర్–టు–ఎయిర్ క్షిపణులు, 120 ఎంఎం ట్యాంక్ మందుగుండు సామగ్రి, అధిక పేలుడు మోర్టార్లు ఉన్నాయి. ఈ మేరకు అమెరికా విదేశాంగ శాఖ ప్రకటన విడుదల చేసింది. అయితే, ఈ ఆయుధాలన్నీ ఎప్పుడు ఇజ్రాయెల్ కు చేరుకుంటాయనేది తెలియలేదు. వీటన్నింటినీ ఇజ్రాయెల్ కు అప్పగించడానికి కొన్నేళ్లు పట్టనున్నట్లు సమాచారం. అమెరికా ఇవ్వనున్న ఈ ఆయుధాలు ఇజ్రాయెల్ సైనిక సామర్థ్యాన్ని దీర్ఘకాలికంగా పెంచుకోవడానికి సాయపడనుంది. కాగా, ఇజ్రాయెల్ పై ప్రతీకార కాంక్షతో రగిలిపోతున్న ఇరాన్, దాడికి సిద్ధమైనట్లు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ ఆయుధ విక్రయ ఒప్పందానికి యూఎస్ ఆమోదించడం గమనార్హం.




## ఏపీ, తెలంగాణ సహా ఆ రాష్ట్రాలకు వర్ష సూచన

నైరుతి రుతుపవనాలు చురుగ్గా ఉన్న క్రమంలో ఈ నెలలో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఐఎండీ ఢిల్లీ సహా 17 రాష్ట్రాలకు వర్ష సూచనలు చేసింది. ఢిల్లీ పరసరాల్లో నిన్న జోరుగా వర్షం కురిసింది. ఇవాళ, రేపు కూడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. అలానే రానున్న 24 గంటల్లో ఢిల్లీ, చండీగఢ్, హర్యానా, పంజాబ్, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, చత్తీస్ గఢ్, బీహార్, జార?ండ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఉత్తరాఖండ్, గుజరాజ్, లక్షద్వీప్, అండమాన్ నికోబార్ దీవులలో మోస్తరు వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది.



### రేపు ఈ రాష్ట్రాల్లో భారీ వర్షాలు

ఆగస్టు 15న కర్ణాటక, కేరళ, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, జార?ండ్, అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, ఒడిశా, బీహార్, పశ్చిమ బెంగాల్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, జమ్ము, హర్యానా, చత్తీస్ గఢ్, ఢిల్లీలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. కేరళ, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు ఐఎండీ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆగస్టు 18వరకూ హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ లలో భారీ వర్షాలు ఉంటాయని ఐఎండీ అంచనా వేసింది. ఆగస్టు 16వరకూ హర్యానాలో వర్షాలు కురుస్తాయని తెలిపింది.

# పెట్టుబడులే లక్ష్యంగా

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని రాష్ట్ర ప్రతినిధి బృందం అమెరికాకు వెళ్లింది. 10న అమెరికా నుంచి బయలుదేరి 11న దక్షిణ కొరియా లోని సియోల్ కి చేరుకున్నారు. దక్షిణ కొరియాలో రెండ్రోజుల పాటు రేవంత్ రెడ్డి పర్యటించారు. పెట్టుబడులే లక్ష్యంగా అమెరికా, దక్షిణ కొరియాలో పర్యటించారు. అక్కడ పలు కంపెనీలతో ఎంవోయూలు చేసుకున్నారు. అందులో భాగంగా కాగ్నిజెంట్‌తో చేసుకున్న ఒప్పందం మేరకు.. వచ్చి రాగానే కోకాపేటలో కొత్త క్యాంపస్‌కి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ఈ నెల 5న తెలంగాణ సర్కార్‌తో కాగ్నిజెంట్ సంస్థ అమెరికాలో ఎంవోయూ చేసుకుంది. ఆ మేరకు 10 రోజుల్లోనే విస్తరణకు శ్రీకారం చుట్టారు. అమెరికా వేదికగా తెలంగాణను ఫ్యూచర్ స్టేట్‌గా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ 4.0 సిటీగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్న వివిధ ప్రాజెక్టులకు భారీ స్పందన వచ్చింది. తెలంగాణను పెట్టుబడుల గమ్యస్థానంగా అమెరికా లోని పారిశ్రామికవేత్తల దృష్టిని ఆకర్షించారు. పర్యటనలో భాగంగా 50కి పైగా సమావేశాలు, 3 రౌండ్ టేబుల్ మీటింగ్‌లు నిర్వహించి పలు కంపెనీ లను క్షేత్ర స్థాయిలో సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. తెలంగాణ లో పెట్టుబడులు పెట్టేందుకు వివిధ రంగాల్లో పేరొందిన భారీ కంపెనీలు ముందుకు వచ్చాయి. ఈ పర్యటనలో 31 వేల 532 కోట్ల రూపాయల పెట్టుబడుల కోసం 19 కంపెనీలతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. దీంతో, రాష్ట్రంలో 30 వేల 750 కొత్త ఉద్యోగాలు లభించనున్నాయి.

### దక్షిణ కొరియాలో

దక్షిణ కొరియాలో పలువురు పారిశ్రామికవేత్తలతో చర్చలు జరిపారు సీఎం రేవంత్ రెడ్డి. కొరియా బ్యూటీ ఇండస్ట్రీ ట్రేడ్ అసోసియేషన్తో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి, తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. శాంసంగ్, ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్, జీఎస్ కల్టెక్స్, సెల్ ట్రయాన్ కంపెనీ ప్రతినిధుల తోనూ సీఎం రేవంత్ రెడ్డి చర్చలు జరిపారు. హన్ రివర్ ప్రాజెక్టును సందర్శించి సియోల్ డిప్యూటీ మేయర్ తో భేటీ అయ్యారు. శామ్‌సంగ్ హెల్త్ కేర్ యూనిట్‌తో సమావేశమై చర్చలు జరిపారు. అలాగే కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీని సీఎం రేవంత్ రెడ్డి బృందం సందర్శించింది. కాల్ టెక్స్ కంపెనీ ప్రతినిధులతో పెట్టుబడులపై చర్చలు జరిపింది. ఇప్పటికే వరంగల్ టెక్స్టైల్స్ పార్కులో పెట్టుబడులు పెట్టేందుకు కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ సానుకూలంగా స్పందించింది.

### 88 వేల కోట్ల పెట్టుబడులు

వల్ అండ్ సెల్ఫ్ సర్టిఫికెషన్ (టీజీ ఐపాస్) లో అనుమతులు, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు దావోస్, ఇటీవలి అమెరికా, దక్షిణకొరియా పర్యటనల ద్వారా రూ.88,432 కోట్ల విలువైన పెట్టుబడులు వచ్చాయి. అలాగే కొత్తగా 1,13,724 కొలువులు లభించేలా రాష్ట్రంలో పెట్టుబడులను పెట్టేందుకు సంస్థలు ముందుకొచ్చాయి. ఐటీ, ఫార్మా, బయోటెక్, పవర్, టెక్స్టైల్స్ రంగాలకు చెందిన సంస్థలు ఇన్వెస్ట్మెంట్స్కు ముందుకు వచ్చాయి.టీజీ ఐపాస్ ద్వారా భారీగా అనుమతులను ఇచ్చారు. నిరుడు డిసెంబర్ నుంచి ఇప్పటి వరకు 1,764 సంస్థలకు టీజీ ఐపాస్ ద్వారా అనుమతులు లభించాయి. వాటి ద్వారా రూ.16,672.81 కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చినట్టయింది. 47,974 మందికి ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. ఈ పీరియడ్లో మార్చిలోనే అత్యధికంగా రూ.11,072.47 కోట్ల మేర పెట్టుబడులు రావడం గమనార్హం. ఆ నెలలో 247 సంస్థలకు పర్మిషన్లు వచ్చాయి. ఇందులో పలు భారీ పరిశ్రమలున్నట్టు అధికారులు చెబుతున్నారు.ఇక, అత్యధికంగా ఫిబ్రవరిలో 262 సంస్థలకు అనుమతులు ఇవ్వగా.. ఆ నెలలో రూ.1,331.83 కోట్లు పెట్టుబడుల రూపంలో వచ్చాయి. డిసెంబర్లో 179 కంపెనీలకు అనుమతివ్వగా.. రూ.244.58 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. జనవరిలో 193 కంపెనీలకు అనుమతిస్తే రూ.897.11 కోట్లు, ఏప్రిల్లో 193 కంపెనీలకు అనుమతిస్తే రూ.447.40 కోట్లు, మేలో 216 కంపెనీలకు అనుమతులివ్వగా రూ.960.41 కోట్లు, జూన్లో 195 కంపెనీలకు అనుమతులిస్తే.. రూ.973.09 కోట్లు, జులైలో 201 కంపెనీలకు అనుమతులివ్వగా రూ.607.83 కోట్లు, ఆగస్టులో ఇప్పటివరకు 78 కంపెనీలకు అనుమతులివ్వగా.. రూ.138.12 కోట్ల మేర పెట్టుబడుల రూపంలో వచ్చినట్టు పరిశ్రమల శాఖ వర్గాలు చెప్తున్నాయికాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబులు దావోస్ టూర్కు వెళ్లారు. వారికది తొలి దావోస్ టూర్ కూడా కావడం విశేషం. ఆ తొలి దావోస్ టూర్ను దిగ్విజయంగా పూర్తి చేశారు. ఆ టూర్లో రూ.40,232 కోట్ల వరకు పెట్టుబడులను రాబట్టగలిగారు. ఇక, తాజాగా అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలో భాగంగా 19 సంస్థలతో సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్ బాబులు భేటీ అయి పెట్టుబడులు సాధించడంలో సక్సెస్ అయ్యారు. రూ.31,532 కోట్ల పెట్టుబడులతో పాటు.. 30,750 మందికి ఉపాధి కల్పించేలా కృషి చేశారు.

### కేటీఆర్ టూర్ల కన్నా ఎక్కువే

కేటీఆర్ ఐటీ, ఇండస్ట్రీస్ మంత్రిగా ఉన్నప్పుడు జరిగిన దావోస్ టూర్లలో మొత్తం కలిపినా రూ.24,500 కోట్ల పెట్టుబడులే రావడం గమనార్హం. 2020 టూర్లో రూ.500 కోట్లు, 2022 టూర్లో రూ.4,128 కోట్లు, 2023 పర్యటనలో రూ.19,900 కోట్ల విలువైన పెట్టుబడులనే ఆకర్షించగలిగారు. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక జరిగిన రెండు టూర్లలోనే రూ.71 వేల కోట్ల విలువైన పెట్టుబడులు రావడం విశేషం.

### భారీ స్వాగతం

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి టీమ్ హైదరాబాద్ చేరుకుంది. బుధవారం ఉదయం 12 గంటలకు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో రేవంత్ టీమ్‌కు ఘన స్వాగతం పలికారు నేతలు, కార్యకర్తలు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు చేపట్టిన టూర్ సక్సెస్ కావడంతో కాంగ్రెస్ శ్రేణులు ఫుల్‌ఖుషీగా ఉన్నాయి. డప్పు చప్పుళ్ల మధ్య పూల బొకేలు, శాలువాలతో ఆయన్ను ముంచెత్తారు. చిరునవ్వులతో అందరికీ అభివాదం చేస్తూ ముందుకు కదిలారు సీఎం.తెలంగాణకు పెట్టుబడులను రప్పించడమే లక్ష్యంగా ఆగష్టు రెండున సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా, దక్షిణ కొరియాకు బయలుదేరింది. 10 రోజులపాటు అమెరికాలో పర్యటించిన ముఖ్యమంత్రి, వ్యాపారవేత్తలు, వివిధ కంపెనీల సీఈఓలతో సమావేశమయ్యారు. కొన్ని కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. మరికొన్ని కంపెనీల ప్రతినిధులు తెలంగాణ పర్యటనకు వస్తామని చెప్పారు. దాదాపు 40 వేల మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. అనంతరం అక్కడి నుంచి దక్షిణకొరియా వెళ్లారు. తెలంగాణలో పరిశ్రమలు పెట్టేందుకు ముందుకొస్తాయని అక్కడి వ్యాపారవేత్తలు చెప్పారుహైదరాబాద్ ఎయిర్‌పోర్టులో దిగిన వెంటనే మీడియాతో మాట్లాడిన మంత్రి శ్రీధర్‌బాబు, బీఆర్ఎస్ నేతలు చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. ఇదేమీ పోటీ పర్యటన కాదని, రాష్ట్ర అభివృద్ధి కోసమే మా ప్రయత్న మన్నారు. రెండుసార్లు వారు ఫ్లాప్ అయ్యారని, అయినా బుద్ధి రాలేదు. ఇలాగే మాట్లాడితే మరోసారి ఫ్లాప్ అవ్వడం ఖాయమన్నారు. మా పర్యటనలపై బీఆర్ఎస్ విషప్రచారం చేస్తోందని దుయ్యబట్టారు.ఫారెన్ టూర్ ఫ్లాప్ షో అన్న బీఆర్ఎస్ నేతలపై తనదైన శైలిలో కౌంటరిచ్చారు మంత్రి శ్రీధర్‌బాబు. అమర్ రాజా బయటకు వెళ్తోందని వారికేమైనా చెప్పిందా? అంటూ ప్రశ్నించారు. ఆనాడు ఆ కంపెనీని అక్కడ నుంచి పంపిస్తే.. ఇక్కడకు వచ్చారని, బీఆర్ఎస్ ఏమీ తీసుకురాలేదన్నారు. పరిశ్రమలకు సంబంధించి అన్ని సదుపాయాలు కల్పిస్తామని, వారికి విశ్వాసం కల్పించేందుకు కృషి చేస్తామన్నారు మంత్రి. మొత్తానికి రేవంత్‌రెడ్డి టీమ్ ఫారెన్ టూర్ సక్సెస్ అయ్యింది.

# అధికారం... ప్రదానం...

-మొదటిపేజీ తరువాయి

నెలకే హస్తం నేతలతో టచ్‌లోకి వచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడమే ఆలస్యం.. వచ్చి గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. సికింద్రాబాద్ ఎంపీగా కాంగ్రెస్ తరఫున పోటీ చేశారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయలేదు. ప్రస్తుతం దానంపై అనర్హత పిటిషన్‌పై తీర్పు పెండింగ్‌లో ఉంది. ఇదిలా ఉంటే.. తాజాగా దానం నాగేందర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి ఝలక్ ఇచ్చారు. ఓ ఇంటి గోడను కూల్చిన కేసులో దానంపై కేసు నమోదుకు సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.అధికారం కోసం పాకులాడే నేతల్లో మొదటి వ్యక్తి దానం నాగేందుర్. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ నేతృత్వంలో దానంకు కాంగ్రెస్ టికెట రాలేదు. దీంతో మరుసటి రోజే టీడీపీలో చేరి ఆ పార్టీ తరఫున పోటీచేసి గెలిచారు. కానీ, ఆ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. దీంతో నెలకే దానం.. తిరిగి నాటి ముఖ్యమంత్రి వైఎస్సార్‌ను కలిశారు. కాంగ్రెస్‌లో చేరతానని వేడుకున్నారు. వైఎస్సార్ రాజనీతి మేరకు ఎమ్మెల్యే పదవికా రాజీనామా చేసి రావాలని సూచించారు. దీంతో రాజీనామా చేసి మళ్లీ కాంగ్రెస్ తరఫున పోటీ చేశారు. కానీ ఓడిపోయారు. అయినా వైఎస్సార్ దానం నాగేందర్‌ను దగ్గరుండి చూసుకున్నారు. అప్పట నుంచి హైదరాబాద్‌లో దానం దందాలు మొదలు పెట్టారు. తెలంగాణ వచ్చాక కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్ గూటికి చేరారు. అక్కడ పదేళ్లు ఉండి.. దందాలు కొనసాగించారు. ఇక గతేడాది కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఇప్పుడు కాంగ్రెస్ గూటికి వచ్చారు. ఇక్కడ మళ్లీ స్వేచ్ఛగా దందాలు మొదలు పెట్టారు.ఇక దానం రూల్స్ విభిన్నంగా ఉంటాయి. దండాలు పెట్టించుకోవడం దాదాగిరి చేయడం ఆయనకు ఇష్టం. అందుకే న్యాయం చేయాలని ఎవరు ముందు వస్తే వారికే న్యాయం చేస్తాడు. కబ్జాకోరే వచ్చి న్యాయం చేయాలన్నా.. బాధితులకు ధమ్కీ



ఇస్తాడు. ముందు వచ్చినవాడితే న్యాయం అని నమ్ముతాడు. ఈ క్రమంలోనే తాజాగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన భూమిలో ఉన్న కాంపౌండ్ వాలన్ ను కూల్చి వేశారు. దీంతో జీహెచ్ఎంసీ అధికారులు దానంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వెంటనే సీఎంవోను సంప్రదించారు. వారు సీఎం రేవంత్‌రెడ్డితో జరిగిన విషయం చెప్పారు. వెంటనే కేసు నమోదు చేయాలని సీఎం ఆదేశించారు. దీంతో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆయనతోపాటు ఆయన అనుచరులపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. జూబ్లీహిల్స్ రోడ్డు నెంబరు 69లోని నందగిరి హిల్స్ లోని గురుబ్రహ్మ నగర్ కాలనీలో 800 గజాల స్థలంలో ఉన్న ప్రహరీ గోడను దానం నాగేందర్ అనుచరులు కూల్చివేశారు. ఆయన అనుచరులు గోపాల్ నాయక్, రాంచదర్ ఈ గోడను కూల్చి వేయించారు. దీనిపై జీహెచ్ఎంసీ అధికారులు చేసిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

### నేను లోకల్ అంటున్న దానం

ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ ఏవీ రంగనాథ్ పై ఎమ్మెల్యే దానం నాగేందర్ ఫైర్ అయ్యారు. రంగనాథ్ కు కొత్తగా వచ్చిన పదవి ఇష్టం లేనట్లు ఉందన్నారు. అందుకే తనపై కేసులు పెట్టారని మండిపడ్డారు. అధికారులు వస్తుంటారు, పోతుంటారు.. నేను లోకల్ అంటూ వార్నింగ్ ఇచ్చారు దానం. నందగిరి హిల్స్ హుడా లేఔట్ లో ప్రజలకు ఇబ్బంది కలుగుతోందని తెలిసి తాను అక్కడికి వెళ్లానని దానం చెప్పారు. అక్కడ జరిగిన విషయాన్ని రంగనాథ్ దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. అక్కడి ప్రజల సమస్యలు పరిష్కరించడం తన బాధ్యతని ఆయన స్పష్టం చేశారు.నందగిరి హిల్స్ ఘటనపై అధికారులకు ప్రివిలేజేషన్ నోటీసులు ఇస్తానని దానం నాగేందర్ చెప్పారు. అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానన్నారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. గతంలోనూ తనపై కేసులు పెట్టారని, ఇప్పటి కేసులు తనకు కొత్తేమీ కాదన్నారు. పేదల కోసం ఎన్ని కేసులైనా భరిస్తానన్నారు.అంతకుముందు నంది హిల్స్ ఘటనలో ఎమ్మెల్యే దానం నాగేందర్ తో పాటు మరికొందరిపై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 69లో ప్రభుత్వ స్థలంలో ప్రహరీని ఈ నెల 10న కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కూల్చేసినట్లు అధికారులు గుర్తించారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ సమక్షంలో గురుబ్రహ్మ నగర్ కి చెందిన గోపాల్ నాయక్, రాంచందర్ నాయక్ తదితరులు కూల్చివేత ఘటనలో ఉన్నట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. ప్రహరీ కూల్చివేతతో రూ.10 లక్షల మేర నష్టం వాటిల్లిందని ఫిర్యాదు చేశారు. ఈ కేసులో దానం నాగేందర్ ను ఏ-3గా పోలీసులు చేర్చారు.

## సిరిసిల్లలో అరుదైన ఖనిజాలు...

**కరీంనగర్ :** సిరిసిల్ల.. ఈ పేరు చెప్తే చేనేత వస్త్రాలను గుర్తుకు వస్తాయి. సాగునీటి వనరులు మదిలో మెదులుతాయి..ఇసుక రీచ్ లు కళ్ళ ముందు కదలాడుతాయి. అలాంటి ఈ ప్రాంతంలో ఇప్పుడు సరికొత్త విషయం వెలుగు చూసింది. శాస్త్రవేత్తల పరిశోధనలు ఈ ప్రాంతంలో అరుదైన ఖనిజాలు వెలుగు చూసాయి. దీంతో రాష్ట్ర గనుల శాఖ మరింత లోతుగా పరిశోధన చేసేందుకు అడుగులు వేస్తోంది. కొత్తపల్లి ? మనోహరాబాద్ రైలు మార్గం నిర్మిస్తుండగా.. జరుపుతున్న తవ్వకాలలో ఈ ఖనిజ సంపద వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో జియో లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సర్వే నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి కోరిందని తెలుస్తోంది. కొత్తపల్లి ? మనోహరాబాద్ రైల్వే లైన్ లో భాగంగా మనోహరాబాద్ నుంచి సిద్దిపేట వరకు రైల్వే లైన్ పూర్తయింది. ఈ రైల్వే లైన్ నిర్మిస్తున్న క్రమంలో సిద్దిపేట నుంచి సిరిసిల్ల వరకు పలు మట్టి నమూనాలను అధికారులు సేకరించి.. తదుపరి పరీక్ష నిమిత్తం పంపించారు.ఈ నమూనాలలో అత్యంత విలువైన ఖనిజా సంపద ఉన్నట్టు అధికారులు గుర్తించారు. దీంతో మరింత లోతుగా పరిశోధన మొదలుపెట్టారు. ఎందుకు సంబంధించిన వివరాలను రాష్ట్ర గనుల శాఖ కేంద్రానికి నివేదికలు పంపించింది. 562.47 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఈ ఖనిజ సంపద సిరిసిల్ల జిల్లాలో విస్తరించి ఉన్నట్టు తెలుస్తోంది. అయితే ఇందులో కొంత సిద్ధిపేట జిల్లాలో ఉన్నట్టు తెలుస్తోంది. ఈ ఖనిజ సంపదలో 15 రకాల లాంతనైడ్స్ ఉన్నాయి. స్కాన్డియం, వేట్రియం వంటి ఖనిజాలు ఉన్నాయి. వేట్రియం బహిరంగ మార్కెట్లో కిలో 32వేలకు పైగా పలుకుతోంది. సిద్దిపేట జిల్లాలోని విటలాపురం, సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలంలోని పెద్ద లింగాపూర్, బస్వాపూర్, లక్ష్మీపూర్ గుట్టల్లో అధికారులు పరిశోధనలు చేస్తున్నారు. వీటి ద్వారా అరుదైన ఖనిజ సంపద బయటపడే అవకాశం ఉందని తెలుస్తోంది. ఒకవేళ భారీ స్థాయిలో ఖనిజాలు ఉంటే..ఇక్కడ మైనింగ్ కార్యకలాపాలు కొనసాగించే అవకాశం ఉందని తెలుస్తోంది.స్కాన్డియం, వేట్రియం వంటి ఖనిజాలను అంతరిక్ష పరిశోధనలో ఉపయోగిస్తారు. ఇక్కడ లభ్యమైన ముడి ఖనిజాలను శుద్ధి చేసి.. రాకెట్లు, ఉపగ్రహాల తయారీలో ఉపయోగిస్తారు. వీటికి వెస్టన్ కంట్రీస్ మార్కెట్లో విపరీతమైన డిమాండ్ ఉంటుంది. స్కాన్డియాన్ని వజ్రాల శుద్ధి, వివిధ రకాలైన ఆమ్లాల తయారీలో ఉపయోగిస్తారు. న్యూక్లియర్ రియాక్టర్ల ఇంధనం లోనూ స్కాన్డియంను ఉపయోగిస్తారు. ఒకవేళ ఇక్కడ భారీ స్థాయిలో గనుక ఖనిజాలు ఉంటే.. కేంద్రం కచ్చితంగా వెలికితీస్తుందని ప్రచారం జరుగుతోంది. అపరమైన ఖనిజ సంపద ఉందని వార్తలు వస్తున్న నేపథ్యంలో.. స్థానికులు కూడా తెగ చర్చించుకుంటున్నారు.

## అప్పటి వరకు మౌనమేనా?

-మొదటిపేజీ తరువాయి

పాల్గొన్నా?.. ఏదో ప్రత్యేకత ఉంటుందని అందరూ భావిస్తారు. తన అనర్గళమైన ప్రసంగాలతో తెలంగాణ ప్రజలకు ఎంతో చేరువయ్యారు కేసీఆర్. ఇప్పుడు ప్రతిపక్ష పార్టీ నేత హోదాలో గులాబీ పార్టీ అధినేత కేసీఆర్ కొన్ని నెలలుగా సైలెంట్‌గా ఉంటున్నారు.రాష్ట్రంలో గులాబీ పార్టీ ప్రతిపక్ష పార్టీగా మారిన తరువాత పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు కేసీఆర్. అప్పటికే కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవితను లిక్కర్ స్కామ్‌లో అరెస్టు చేశాయి దర్యాప్తు సంస్థలు. కవిత అరెస్టు.. రాజకీయ కుట్రలో భాగంగా జరిగిందని గులాబీ పార్టీ విమర్శలు చేస్తున్నా?. ఎన్నికల ప్రచారంలో మాత్రం ఎక్కడా ప్రస్తావించలేదు కేసీఆర్. పార్టీ అంతర్గత సమావేశాల్లో మాత్రం అధినేత కేసీఆర్ తన ఆవేదనను వ్యక్తం చేశారు.కుమార్తె అరెస్ట్ అయితే ఏ తండ్రికి అయినా బాధ ఉండదా అంటూ వ్యాఖ్యానించారు. ఈ విషయంలో అగ్నిపర్వతంలా రగిలి పోతున్నా సైలెంట్‌గా ఉండక తప్పడం లేదన్నారు కేసీఆర్. ఈ వ్యాఖ్యలను గమనిస్తే కేసీఆర్ ఏ స్థాయిలో ఒత్తిడిలో ఉన్నారన్నది అంచనా వేయవచ్చు. ఈ కారణంగానే పార్టీ నేతలను, కార్యకర్తలను కలుసుకునేందుకు కేసీఆర్ పెద్దగా ఆసక్తి చూపడం లేదన్న చర్చ పార్టీలో జరుగుతుంది.పార్టీ కార్యక్రమాల నిర్వహణపైన గులాబి నేతలు కసరత్తు చేసి కార్యాచరణను సిద్ధం చేసినా కేసీఆర్ ఆసక్తి చూపడం లేదు. ఈ సమయంలో ఎలాంటి నిర్ణయం తీసుకున్నా తప్పుడు సంకేతాలు వెళ్తాయన్న అభిప్రాయంతో కేసీఆర్- పార్టీ కార్యక్రమాలను కూడా పెద్దగా పట్టించుకోవడంలేదని తెలుస్తోంది. కుమార్తె కవితకు బెయిల్ వచ్చిన తర్వాతే పార్టీ కార్యక్రమాల్లో కేసీఆర్ పాల్గొనే అవకాశం ఉన్నట్లు సమాచారం. బెయిల్ తర్వాతే పార్టీ నేతలకు పూర్తిస్థాయిలో కేసీఆర్ అందుబాటులో ఉండే అవకాశం కనిపిస్తుంది. ఈ కారణంగానే అసెంబ్లీ సమావేశాల్లో హాజరయ్యేందుకు కేసిఆర్ పెద్దగా ఆసక్తి చూపడంలేదని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతుంది. లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్ అయిన ఆప్ నేత, ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాకు బెయిల్ వచ్చింది. దీంతో కల్వకుంట్ల కవితకు కూడా త్వరలో బెయిల్ మంజూరు అవుతుందన్న ధీమాతో గులాబీ పార్టీ ఉంది. అయితే సుప్రీంకోర్టు ఎమ్మెల్సీ కవితకు మధ్యంతర బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది. తదుపరి విచారణ ఆగస్టు 20కి వాయిదా వేసింది. దీంతో కవితకు బెయిల్ వచ్చే వరకు కేసీఆర్ మౌనంగానే ఉండే అవకాశం కనిపిస్తోంది.

## నేడే మూడో విడత రుణమాఫీ

-మొదటిపేజీ తరువాయి

జమ కానుంది.దక్షిణకొరియాలో పర్యటనలో ఉన్న రేవంత్ రెడ్డి బుధవారం హైదరాబాద్ చేరుకుంటారు. గురువారం ఉదయం గోల్కొండ కోటలో జరిగే స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొంటారు. ఈ కార్యక్రమం ముగిసిన అనంతరం ఖమ్మం జిల్లాకు సీఎం బయలుదేరుతారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ చేస్తోంది. ఇందులో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం మూడో విడత రుణమాఫీకి సిద్ధమైంది. జూలై 15వ తేదీన రుణమాఫీ జీఓ జారీ చేసిన ప్రభుత్వం.. కేవలం మూడు రోజుల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో నిధులు జమ చేయడం ప్రారంభించింది.జూలై 18న తొలి విడతలో రూ.లక్ష వరకు రుణ మాఫీ చేసింది. ఇందులో 11లక్షల 14వేల412 మంది రైతులకు రూ.6,034.97కోట్లు విడుదల చేసింది. జూలై 30వ తేదీన రెండో విడతలో రూ.లక్షన్నర వరకు రుణాలను మాఫీ చేసింది. ఈ మేరకు రేపు రూ.2లక్షల వరకు మాఫీ చేయనుంది. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా 32.50లక్షల మంది రైతులను రుణ విముక్తులను చేసేందుకు రూ.31వేల కోట్ల రుణమాఫీకి ప్రభుత్వం నిధులు కేటాయించి దేశంలోనే కొత్త రికార్డు నెలకొల్పింది.మూడో విడతలో మొత్తం 14.45 లక్షల మందికి రుణమాఫీ అవుతుందని ప్రభుత్వం తెలిపింది. కేవలం 12 రోజుల వ్యవధిలోనే మూడు విడతల్లో కలిపి దాదాపు 17.55 లక్షల మంది రైతులకు రూ.12వేల కోట్లకుపైగా రుణాలు మాఫీ చేస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది.

## 50 వేల కోట్ల అప్పులా...

**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోనే 50 వేల కోట్ల రూపాయలు అప్పులు తీసుకురావటంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. మార్పు అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఎప్పుడూ లేని విధంగా రికార్డు స్థాయిలో 8 నెలల్లోనే 50 వేల కోట్ల అప్పు చేయటమేనా వాళ్లు చెప్పిన మార్పు అని ప్రశ్నించారు. ఒక్క కొత్త ప్రాజెక్ట్ కూడా లేకుండా రూ. 50 వేల కోట్ల రూపాయలు అప్పు తేవాల్సిన అవసరమెమొచ్చిందని నీలదీశారు. 2023 నాటికి రాష్ట్రం 5,900 కోట్ల మిగులు బడ్జెట్ తో ఉంటే 8 నెలల కాలంలో దాన్ని 50 కోట్ల అప్పుగా మార్చేశారని మండిపడ్డారు. రాష్ట్ర సంపద పెంచిన బీఆర్ఎస్ పై అప్పులు, అప్పులు అంటూ తప్పుడు ప్రచారం చేశారన్నారు. అపోహలు, అర్థ సత్యాలను ప్రచారం చేసి జనాన్ని తప్పుదోవ పట్టించారని మండిపడ్డారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మాత్రం అన్ని రికార్డులను బద్దలు కొడుతూ అప్పులు చేయటంలో టాప్ లో నిలుస్తుందన్నారు. దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏం సమధానం చెబుతుందని కేటీఆర్ ప్రశ్నించారు. ఇదే విధంగా అప్పులు చేసుకుంటూ పోతే కాంగ్రెస్ పదవీకాలం ముగిసే నాటికి 4-5 లక్షల కోట్ల అప్పుల భారం రాష్ట్రం పై పడడం ఖాయమని చెప్పారు. అప్పుల విషయంలో బీఆర్ఎస్ ను బద్నాం చేసి ప్రజలను మోసం చేయటంలో కాంగ్రెస్ విజయవంతమైందన్నారు. కానీ ప్రజలు అన్ని గమనిస్తున్నారని సరైన సమయంలో కాంగ్రెస్ కు కచ్చితంగా బుద్ది చెబుతారని ధీమా వ్యక్తం చేశారు.

పల్లెల్లో పాలన పడకేసింది - కేటీఆర్

'కాంగ్రెస్ పాలనలో.. పల్లెలు, పట్టణాలు కంపు కొడుతున్నాయి.. ఓవైపు తెలంగాణ పల్లెల్లో పాలన పూర్తిగా పడకేసింది.. మరోవైపు పట్టణాల్లో పరిస్థితి అధ్వాన్నంగా మారింది.. అటు కేంద్రం నుంచి, ఇటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు నిలిచిపోవడంతో పంచాయతీలు తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. పాత పనులకు ఎనిమిది నెలలైనా బిల్లులు చెల్లించకపోవడంతో అప్పుల ఊబిలో కూరుకుపోయిన తాజా మాజీ సర్పంచ్ ల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పారిశుధ్యం, డ్రైనేజీ నిర్వహణ అధ్వాన్నంగా మారడంతో.. పల్లెల్లో ప్రజల జీవనం దినదిన గండంలా మారింది. దోమల మందుకు కూడా నిధులు లేకపోవడంతో పంచాయతీల్లో డెంగ్యూ, మలేరియా విజృంభిస్తున్నాయి" అని కేటీఆర్ మరో పోస్ట్ చేశారు.

## ఎర్రబెల్లి పార్టీ మార్పు.. ఊహాగానాలు

**వరంగల్ :** మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత ఎర్రబెల్లి దయాకర్ రావు పార్టీ మార్పు ఎపిసోడ్ మళ్లీ తెరపైకి వచ్చింది. దయాకర్ రావు కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అయితే ఒక్కసారిగా దయాకర్ రావు పార్టీ మారకపోవడంతో పాటు, బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు, నియోజకవర్గానికి దూరంగా ఉంటూ వచ్చారు. దయాకర్ రావు మనస్సు మార్చుకున్నారా... లేదా బీఅర్ఎస్ లోనే కొనసాగాలనుకున్నారో తెలియదు కానీ మళ్ళీ యాక్టివ్ అయ్యారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మాస్ లీడర్ గా, బీ ఆర్ ఎస్ లో కీలక నేతగా కొనసాగుతున్న నేత ఎర్రబెల్లి దయాకర్ రావు మళ్ళీ యాక్టివ్ అయ్యారు. కాంగ్రెస్ లోకి వెళ్తున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరగడంతో బీ అర్ ఎస్ కు కొద్దిరోజులుగా దూరంగా ఉంటూ వచ్చారు. బీ అర్ ఎస్ సైతం దయాకర్ రావును పెద్దగా సీరియస్ గా తీసుకోలేదు. అయితే కొద్ది రోజులుగా దయాకర్ రావు పార్టీ కార్యక్రమాలతో పాటు నియోజకవర్గానికి వచ్చి వెళ్తున్నారు.కాంగ్రెస్ లో చేరికలపై ఎర్రబెల్లి దయాకర్ రావు అనుచరులతో కీలక సమావేశం నిర్వహించారు. రెండు రోజుల క్రితం పాలకుర్తి నియోజకవర్గానికి వచ్చిన ఎర్రబెల్లి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నియోజకవర్గ పర్యటనలో భాగంగా తొర్రూరులో ఎర్రబెల్లి ముఖ్య నేతలు, అనుచరులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి మీడియాకు అనుమతి లేదని చెప్పారట. అంతే కాకుండా సమావేశంలో ఉన్నవారు ఫోటోలు, వీడియో లు తీయవద్దని హెచ్చరించారట. సమావేశాల్లో దయాకర్ రావు తాను పార్టీ మారుతున్నట్లు ప్రచారం అవాస్తవమని, కాంగ్రెస్ పెద్దలు తనను సంప్రదించి ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రిపదవి ఇస్తామనారని అనుచరులతో ఎర్రబెల్లి చెప్పినట్లు సమాచారం. తాను కాంగ్రెస్ లో చేరనని, ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైందని ప్రజలు బీఆర్ఎస్‌ను కావాలని కోరుకుంటున్నారని దయాకర్ రావు చెప్పారని తెలిసింది. తాను అమెరికాకు వెళ్దామనుకున్నది వాస్తవమే. అదే సమయంలో రేవంత్ రెడ్డి అమెరికా టూర్ ఖరారు కావడంతో రద్దు చేసుకున్నానని ఎర్రబెల్లి అనుచరులతో తెలిపారట. ఈనెల చివరి వారంలో వెళ్లనున్నట్లు చెప్పినట్లు సమాచారం. పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం సొంతంగా డబ్బులు ఖర్చు చేశానని కూడా అనుచరులతో అన్నారట. అయితే పార్టీ మార్పుపై దయాకర్ రావు క్లారిటీ ఇవ్వడంతో అనుచరులు, కార్యకర్తలు అందం వ్యక్తం చేశారట.


## సంపాదకీయం

# దేశంలో విజృంభిస్తున్న నిరుద్యోగం!

నిరుద్యోగం అనేది భారతదేశ ఆర్థిక రంగాన్ని సవాలు చేస్తూనే ఉన్న ఒక క్లిష్టమైన సమస్య. స్వాతంత్ర్యానంతర భారతదేశంలో ఎన్నడూ లేనంతగా నేడు నిరుద్యోగ పరిస్థితిని దేశం దారుణంగా ఎదుర్కొంటున్నది. స్వతంత్ర ఆలోచనా సంస్థ అయిన సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (%జవీ×జు%) నుండి తాజా డేటా ప్రకారం, భారతదేశంలో నిరుద్యోగిత రేటు 2024 జూన్‌లో 9.2 శాతంగా ఉంది, ఇది 2024 మేలో 7 శాతం నుండి గణనీయంగా పెరిగింది. %జవీ×జు% యొక్క కన్స్యూమర్ పిరమిడ్స్ హౌస్‌హోల్డ్ సర్వే ప్రకారం జూన్ 2024లో మహిళా నిరుద్యోగం జాతీయ సగటు కంటే 18.5 శాతానికి చేరుకుంది. ఇది గత ఏడాది ఇదే కాలంలో 15.1 శాతం పెరిగింది. అదే సమయంలో, పురుషుల నిరుద్యోగం 7.8 శాతంగా ఉంది, ఇది జూన్ 2023లో 7.7 శాతం కంటే కొంచెం ఎక్కువగా ఉంది. గ్రామీణ భారతంలో నిరుద్యోగిత రేటు సగటున 7 శాతం కంటే ఎక్కువగా ఉండగా, పట్టణాల్లో 8 నుంచి 10 శాతం ఉన్నట్టు ఈ డేటా వెల్లడించింది. కార్మిక భాగస్వామ్యం కూడా 42.9 నుంచి 39.8 శాతానికి పడిపోవడంతో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఉపాధి పొందుతున్న వారి సంఖ్య పెరగడం లేదని, ఏండ్లకేండ్లు ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకోకపోవడం, ప్రైవేటు ఉద్యోగాల కల్పన లేకపోవడంతో నిరుద్యోగిత రేటు అంతకంతకూ పెరుగుతున్నదని %జవీ×జు% ఆందోళన వ్యక్తం చేసింది. లేబర్ పార్టిసిపేషన్ రేటు (%ూ=%) మేలో 40.8 శాతం నుండి 2024 జూన్‌లో 41.4 శాతానికి, జూన్ 2023లో 39.9 శాతానికి పెరిగింది. గ్రామీణ నిరుద్యోగిత రేటు మేలో 6.3 శాతం నుంచి జూన్‌లో 9.3 శాతానికి పెరిగింది. పట్టణ నిరుద్యోగిత రేటు 8.6 శాతం నుంచి 8.9 శాతానికి పెరిగింది. 2024-25 బడ్జెట్‌లో జాతీయ ఉపాధి హామీ పథకానికి కేంద్రం నిధుల కోత పెట్టింది. అదేవిధంగా సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను బలోపేతం చేయడంపై శ్రద్ధ చూపకపోవడం, జాతీయ జీవనోపాధి మిషన్, గ్రామీణ గృహ నిర్మాణ పథకం, తదితర సంక్షేమ రంగాలకు కూడా కేంద్రం బడ్జెట్ కేటాయింపుల ప్రభావం ఉపాధి కల్పనపై తీవ్రంగా పడుతోంది. స్టార్టప్ ఇండియా, మేకిన్ ఇండియా పథకాలు అటకెక్కడంతో నిరుద్యోగిత రేటు అమాంతం పెరిగిపోయింది. కేంద్ర ప్రభుత్వం కొత్త ఉద్యోగాలు సృష్టించకపోగా ఉన్న ఉద్యోగాల్లో కూడా కోత పెడుతుండటంతో నిరుద్యోగుల సంఖ్య నానాటికీ పెరుగుతున్నది. దేశంలోని మొత్తం 389 ప్రభుత్వరంగ సంస్థల్లో 2014లో 16.9 లక్షల ఉద్యోగులు ఉండగా, 2022 లో ఈ సంఖ్య 14.6 లక్షలకు తగ్గింది. ఒక్క బీఎస్ఎన్ఎల్‌లోనే గత తొమ్మిదేండ్లలో లక్షా 81వేల మంది ఉద్యోగులు తమ ఉద్యోగాలను కోల్పోయా రు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలిస్తామంటూ ఇచ్చిన హామీ ప్రకారం లెక్కేసుకున్నా.. గడిచిన పదేండ్లలో కొత్తగా 20 కోట్ల ఉద్యోగాల సృష్టి జరగాలి. అయితే, ప్రభుత్వ రంగంలో కేంద్రం కేవలం 7 లక్షల ఉద్యోగాలను మాత్రమే భర్తీ చేసింది. అంటే ఏడాదికి సగటున 70 వేల పోస్టులను మాత్రమే నింపింది. ఇచ్చిన హామీలో ఇది 0.35 శాతం కూడా కాదు. భారతదేశ జనాభా 140 కోట్లు, పనిచేయగల మొత్తం శ్రామికశక్తి 85 కోట్లు. అర్హతకు తగిన ఉద్యోగం కోసం వేచిచూస్తూ ఇతర పనులు చేస్తున్నవారు 32.8 కోట్లు, పనికి తగిన వేతనం పొందుతున్న వారు 30.4 కోట్లు, డిగ్రీ పూర్తయ్యి ఇప్పటికిప్పుడు ఉద్యోగం కావలసినవారు 21.8 కోట్లు... డిగ్రీ పూర్తయిన 42% మందికి ఉద్యోగాలు లేనే లేవు. పదేండ్లలో భర్తీ చేసిన ప్రభుత్వ ఉద్యోగాలు కేవలం అక్షరాల 7 లక్షలు . కేవలం 5 కిలోల ఉచిత రేషన్ నిరుద్యోగాన్ని ఎలా రూపుమాపుతుందో అర్థం చేసుకోవాలి. ఉపాధిని అందించేవి ప్రధానంగా మూడు రంగాలు ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాలు. ప్రైమరీ సెక్టార్‌లో వ్యవసాయం, సెకండరీ సెక్టార్‌లో తయారీ, తృతీయ రంగంలో సేవలు ఉన్నాయి. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలో, త్రిభుజాకార ప్రాథమిక రంగంలో ఉపాధి తక్కువగా, ద్వితీయ, తృతీయ రంగాల్లో ఎక్కువగా ఉత్పత్తి చేయబడుతుంది. ఇక్కడ ప్రధాన సమస్య ఏమిటంటే, భారత ప్రభుత్వం క్రోనీ క్యాపిటలిస్ట్ విధానమే, దీనివల్లే భారత దేశంలో తయారీ రంగం చాలా బలంగా మారడం లేదు. %మీవీజు% రంగానికి వ్యాపారాన్ని సులభతరం చేయడం అతిపెద్ద సమస్యగా మారుతోంది. విద్య నైపుణ్యాభివృద్ధి నాణ్యమైన విద్య, వృత్తి శిక్షణకు ప్రాప్యతను మెరుగుపరచడం, డిమాండ్ నైపుణ్యాలపై దృష్టి సారించడం. అలాగే ఆర్థిక వైవిధ్యం వ్యవసాయంపై ఆధారపడటాన్ని తగ్గించడానికి తయారీ, పర్యాటకం సేవల వంటి రంగాలలో వృద్ధిని ప్రోత్సహించడం. అలాగే జాబ్ క్రియేషన్ ఇనిషియేటివ్స్ ఉపా ధి అవకాశాలను పెంచడానికి మేక్ ఇన్ ఇండియా, స్టార్ట్-అప్ ఇండియా డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాలను చిత్త శుద్ధితో అమలు చేయాలి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులలో ఇన్వెస్ట్ చేయాలి, నిర్మాణరంగం, సంబంధిత పరిశ్రమలలో ఉద్యోగాలను సృష్టించాలి. గ్రామీణాభివృద్ధి, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, గ్రామీణ మౌలిక సదుపాయాలు, సేవలలో ఉద్యోగాలను సృష్టించడంపై దృష్టి పెట్టాలి. ప్రభుత్వం, పరిశ్రమలు, పౌర సమాజం మధ్య సమన్వయం అవసరం. నిరుద్యోగం మూల కారణాలను పరిష్కరించడం ద్వారా, భారతదేశం మరింత సమగ్రమైన, స్థిరమైన వృద్ధి నమూనా సృష్టించగలదు.

# బాపూజీ సన్నిహిత సహచరులు

భారత స్వాతంత్ర్యోద్యమంలో అనేకమంది తమ ధన ప్రాణాలను పణంగా పెట్టారు. హిందువులూ, ముస్లిములూ భాగస్వాములై గాంధీజీతో భుజం భుజం కలిపి నడిచారు. అందులో ముస్లింల సంఖ్య లెక్కకు మిక్కిలి. ఈసందర్భంగా కొందరిగురించైనా తెలుసుకోవడం ఎంతైనా సముచితం. గాంధీజీ స్వగ్రామమైన పోరు బందర్ లో దాదా అబ్దుల్లా ఆందం జవేరీ అనే ఒక ప్రఖ్యాత ముస్లిం వ్యాపారి ఉండేవారు. ఆయనకు దక్షిణాఫ్రికాలో వ్యాపారాలున్నాయి. అక్కడి తన కంపెనీ న్యాయవాదులకు సహకరించేందుకు తన గ్రామస్తుడైన గాంధీజీని దక్షిణాఫ్రికా పిలిపించుకున్నారు. అప్పటినుండి ఆయనకు అన్ని విషయాల్లో సహకరిస్తూ మార్గదర్శిగా నిలిచారు. దక్షిణాఫ్రికాలో భారతీయులు ఎదుర్కొంటున్న వివక్షను గాంధీజీకి వివరించి, దానికి వ్యతిరేకంగా పోరాడడానికి, ' నాటల్ ఇండియన్ కాంగ్రెస్ ' అనే ఒక సంస్థను ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా దాదా అబ్దుల్లా, కార్యదర్శిగా గాంధీజీ ఎంపికయ్యారు. మరికొంతమంది ప్రముఖులు ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు, సభ్యులుగా నియమితులయ్యారు. దాదా అబ్దుల్లా జీవించి ఉన్నంతవరకు గాంధీకి వెన్నుదన్నుగా ఉండి, ఆయనకు మార్గదర్శకులుగా నిలిచారు. 'ప్రజాసేవ చేయాలనే కోరిక, దానికి కావలసిన శక్తినాకు దాదా అబ్దుల్లా సహచర్యంలోనే లభించాయి'. అని గాంధీజీ తన ఆత్మకథలో రాసుకున్నారు. దక్షిణాఫ్రికాలో వివక్షకు వ్యతిరేకంగా పోరాడి విజయం సాధించిన గాంధీజీ భారత దేశానికి వచ్చీరాగానే ఆంగ్లేయులకు వ్యతిరేకంగా చంపారన్ రైతాంగ పోరాటాన్ని భుజానికెత్తుకున్నారు. చంపారన్ రైతాంగ పోరాట నాయకులు షేక్ గులాబ్ , ముహమ్మద్ మోనిస్ అన్సారీ గాంధీజీకి కుడి భుజంగా నిలిచి సహకరించారు. దక్షిణాఫ్రికాలో జాతి వివక్షతకు వ్యతిరేకంగా పోరాడి విజయుడైవచ్చిన గాంధీజీకి ఇక్కడ కూడా వివక్ష తప్పలేదు. తొలుత పాట్నాలోని బాబూ రాజేంద్రప్రసాద్ (అప్పటికాయన న్యాయవాదే) ఇంట్లోకి ఆయనకు అనుమతి లేకుండా పోయింది. ఆసమయాన రాజేంద్ర ప్రసాద్ ఇంట్లో లేరు. బావిలో నీళ్ళుతోడుకోడానికి, ఇంటి మరుగుదొడ్డి వాడుకోడానికి గాని ఆయనకు అనుమతి లభించలేదు. ఈ విషయాలను గాంధీజీ తన ఆత్మకథలో రాసుకోవడమే కాకుండా, కొడుకు మణి లాల్ గాంధీకి ఉత్తరం ద్వారా తెలియజేశారు. అప్పుడాయనకు పాట్నా గ్రామస్తుడైన తన లండన్ సహచరుడు అడ్వకేట్ మౌలానా మజ్హరుల్ హఖ్ గుర్తుకొచ్చారు. బాబూజీ ఇంట తనకెదురైన పరిస్థితిని వివరిస్తూఆయనకు కబురు పెట్టారు. వెంటనే మజ్హరుల్ హఖ్ ఆఘమేఘాల మీద గాంధీజీ దగ్గరికొచ్చి, ఆయనకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. తరువాత ఆయన చంపారన్ చేరుకొని అక్కడి రైతుల గోసను విన్నారు. నీలిమందు సాగుచేయాలని ఆంగ్లపాలకులు తమపై జరుపుతున్న దౌర్జన్యాలను రైతులు గాంధీజీకి ఏకరువు పెట్టారు. చంపారన్ రైతుల్లో గాంధీజీకి ఉన్నఆదరణ, తదనంతర పరిణామాలనూ పసిగట్టిన ఆంగ్లఅధికారి ఇర్విన్ గాంధీ అడ్డుతొలగించుకోవాలని పథకం పన్నాడు. గాంధీజీని భోజనానికి ఆహ్వానించి, ఆయనకు విషమిచ్చి చంపేబాధ్యతను తనవంట మనిషి బతఖ్ మియా అన్సారీకి అప్పగించాడు. గాంధీజీని చంపితే ఊహకు అందని బహుమతులతో సత్కరిస్తానని, లేకపోతే నరకం చూపిస్తానని భయపెట్టాడు.



కాని బతఖ్ మియా తన ప్రాణాలకు తెగించి బాపూజీ ప్రాణాలు రక్షించారు. ఆంగ్లేయుల కుట్రల నుండి బాపూజీ ప్రాణాలు కాపాడి భారత స్వాతంత్రోద్యమానికి నాయకత్వాన్ని అందించారు. చంపారన్ రైతాంగ పోరాటంలో విజయం సాధించిన గాంధీజీ భారత జాతీయ ఉద్యమంలోకి దూకారు. భారత స్వాతంత్ర్య చరిత్రలో ' అలీ బ్రదర్స్ ' గా ప్రసిద్ధి గాంచిన ముహమ్మద్ అలీ జౌహర్ , షౌకత్ అలీజౌహర్ లఅండ గాంధీజీకి కొండంత బలాన్నిచ్చింది. వారితో గాంధీజీ ఎంతగా కలిసిపొయ్యారంటే, ఆబాదీబానూకు తాను మూడవ సంతానమని చెప్పుకుంటూ, ఆమెను అమ్మా అని పిలిచేవారు. స్వాతంత్రోద్యమంకోసం ఆమె గాంధీజీకి భారీ మొత్తంలో ఆర్థిక సహాయం అందించేవారు. ఉద్యమ అవసరాలకోసం గాంధీజీని ఆపద్బాంధవుడిలా ఆదుకున్న మరో సహచరుడు ఉమర్ సుభానీ. బొంబాయిలో ఏమీటింగు జరిగినా అందులో సగానికి సగం ఉమర్ సుభానీ ఒక్కడే భరించేవారు. 1921 లో ' తిలక్ స్వరాజ్య నిధి' కి విరాళాలు సేకరించే సమయాన గాంధీజీకి బ్లాంక్ చెక్కు ఇచ్చి'ఎంతకావాలో రాసుకోండి' అన్న ఉదార గుణ సంపన్నుడు సుభానీ. గాంధీజీ మరో ప్రాణ స్నేహితుడు, దక్షిణాఫ్రికా నుండి కుటుంబంతో సహా గాంధీజీ వెంట భారత దేశానికి వచ్చేసిన మిత్రుడు ఇమాం అబ్దుల్ ఖాదిర్ బావజీర్ . గాంధీజీ ఆయన్ని ప్రేమగా ' ఇమాం సాబ్' అని పిలుచుకునేవారు. ఆయన సతీమణి, ఇద్దరు కుమార్తెలు కూడా ఆశ్రమంలోని ప్రెస్ లో పనిచేసేవారు. గాంధీజీ ఇమాం సాహెబ్ ను తన సోదరునిగా పరిగణిస్తూ, ఆయన కూతురు ఫాతిమా బేగం వివాహం స్వయంగా దగ్గరుండి జరిపించారు. 1920 ఏప్రిల్ 2 వ తేదీన జరిగిన ఈ వివాహ వేడుకకు సంబంధించి గాంధీజీ పేరున ప్రచురితమైన ఆహ్వాన పత్రిక భారత జాతీయోద్యమ సాహిత్య చరిత్రలో కలికితురాయిగా నిలిచిపోయింది. తను పెళ్ళిపెద్దగా వ్యవహరించి జరిపిన ఈవివాహ విశేషాలను స్వయంగా గాంధీజీ తన' నవ జీవన్ ' పత్రికలో విశేషంగా ప్రచురించారు. గాంధీతో కలిసి నడిచిన మరో సహచరుడు, స్వాతంత్ర్య సమరయోధుడుఖాన్ అబ్దుల్ గఫ్ఫార్ ఖాన్ . సరిహద్దు గాంధీగా ప్రసిద్ధుడు. 'ఆయుధం పట్టుకొని యుద్ధం చేసే పఠాన్ కన్నా అహింసను ఆయుధంగా ధరించిన ఈ పఠాన్ చాలా ప్రమాదకారి' అని బ్రిటీష్ పాలకులతో అనిపించుకున్న ధీరోదాత్తుడు. 'ఖుదాయి ఖిద్మత్ గార్' పేరిట భారత స్వాతంత్ర్య పోరాటానికి స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసిన శాంతికాముకుడు. 1969 లో గాంధీజీ శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనడానికి వచ్చిన ఖాన్ పార్లమెంట్ సంయుక్త సమావేశంలో మాట్లాడుతూ, ' మీరు బుద్ధుడిని మరచిపోయినట్లుగానే గాంధీని మరచి పోతున్నారు' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కనుక గాంధీతో పాటు, సరిహద్దు గాంధీని కూడా స్మరించుకోవలసిన కర్తవ్యం మనపై ఉంది. మౌలానా అబుల్ కలాం ఆజాద్ - ఈయన మహాత్మాగాంధీకి అత్యంత సన్నిహితుడు. జాతి గర్వించదగ్గ గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు. 1920 లో తొలిసారి గాంధీజీని కలుసుకున్నది మొదలు చివరివరకు ఆయనతో భుజంభుజం కలిపి నడిచారు. అహింసా మార్గాన ఖిలాఫత్ - సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొన్నారు. దేశ విభజనను నిర్ద్వందంగా వ్యతిరేకించారు. పదేళ్ళకు పైగా జైలు జీవితం గడిపారు. భారత దేశానికి తొలి విద్యాశాఖ మంత్రిగా సేవలందించారు. ఈవిధంగా అసంఖ్యాకమంది ముస్లింలు గాంధీజీకి మిత్రులుగా, ఉద్యమ భాగస్వాములుగా వెలుగొందారు. నేటి మన దేశ పరిస్థితుల దృష్ట్యా సంక్షిప్తంగానైనా స్వాతంత్రోద్యమంలో ముస్లింల భాగస్వామ్యానికి సంబంధించిన వాస్తవాలను ప్రజలకు పరిచయం చేయడం, ముఖ్యంగా యువతరానికి తెలియజేయడం మనందరి కర్తవ్యం.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సమస్యల సవాళ్ళు స్వాగతాలు !

భరతమాత హృదయం అఖండం, అద్వితీయం. పరాయి పాలనకు చరమగీతం పాడిన భారత పౌరులు స్వేచ్ఛాగీతాలు ఆలపిస్తూనే శుద్ధ సందర్భం. 15 ఆగష్టు 1947 రాత్రి వేళ శ్వేతజాతీయుల పరాయి పాలనకు స్వస్తి పలికి, స్వేచ్ఛా గాలులు పీల్చింది స్వర్ణ భారతి. గత 77 ఏండ్లుగా స్వతంత్ర భారతంలో తనదైన పటిష్ట భారత రాజ్యాంగం అమలులోకి రావడంతో "సార్వభౌమ సోషలిస్ట్ లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర భారతి"కి పూర్ణ స్వరాజ్యం సిద్ధించినట్లు అయ్యింది. 26 నవంబర్ 1949న భారత రాజ్యాంగాన్ని పార్లమెంట్/రాజ్యాంగ సభ ఆమోదించడం జరిగిందని మనకు తెలుసు. నేడు దేశం 78వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహిస్తూ ప్రజల్లో దేశభక్తి భావనలను జాగృతం చేస్తున్నది. "ఘర్ ఘర్ మే తిరంగా" నాట్యమాడుతున్నది. విపత్తులు కమ్మిన కారుమబ్బుల అకాలంలో కూడా ఇండియా కొంత నిగ్రహాన్ని ప్రదర్శించి, బయట పడి అభివృద్ధి దిశగా వడివడిగా నడవడం సంతోషదాయకం. భారత భవ్య సౌభాగ్యాన్ని స్మరించుకుంటూ, మనల్ని వెంటాడుతున్న సమస్యల సవాళ్ళను గుర్తు చూసుకోవలసిన, సమాధానాలు శోధించవలసిన శుభ సందర్భమిది.



అయోధ్యలో బాలరాముడు కొలువైన శుభ వేళ దేశమంతా రామనామంతో ప్రతిధ్వనిస్తోంది. గత ఏడున్నర దశాబ్దాలకు పైగా స్వతంత్ర, గణతంత్ర భారతం సమగ్రాభివృద్ధి దిశగా వడివడిగా అడుగులు వేసే ప్రయత్నాలు చేస్తూనే ఉన్నది. మరో వైపు దేశ నలుమూలల పలు ప్రధాన సమస్యల విష వలయాలు విస్తరిస్తూనే ఉన్నాయి. విదేశీ ఉగ్ర మూకలు మన సమైక్యతకు తూట్లు పొడిచే విఫలయత్నాలను చేస్తూనే ఉన్నారు. నేటి గణతంత్ర దినోత్సవ శుభసమయాన ప్రతి ఒక్కరు తాను ఎదుగుతూ దేశ సుస్థిరాభివృద్ధిలో భాగస్వామ్యం తీసుకోవలసిన అగత్యం ఏర్పడింది. వ్యవసాయ ఉత్పత్తులు, శాస్త్ర సాంకేతికాభివృద్ధి ఫలాలు, ప్రపంచంలోనే నైపుణ్య యువ దేశంగా నిలవడం, మహమ్మారులను సమర్థవంతంగా ఎదుర్కోవడం, ప్రజారోగ్య ప్రగతి, విద్య వనరులు, నైపుణ్య యువభారత నిర్మాణం లాంటి పలు రంగాల్లో కొంత ప్రగతి సాధించామని అంగీకరించాల్సిందే. అంతరిక్ష పరిశోధనలు, డిజిటల్ యుగ పునాదులు, అంతర్జాతీయ గుర్తింపులు, పునరుత్పాదక శక్తి వనరులు, పారిశ్రామిక ప్రగతి రథ గమనాలు, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ విస్తరణలు, సర్వ శక్తివంతమైన త్రివిధ దళాలు, స్మార్ట్‌ఫోన్ సంచలనాలు, ఆర్థిక పటిష్టతలు, ఆటోమొబైల్ ఉరుకులు పరుగులు, వ్యవస్థీకృత సంస్కరణలు, కృత్రిమ మేధోయుగం వైపు పయనాలు లాంటి రంగాల్లో భారతం కొంత ప్రగతిని సాధించిందనటంలో అతిశయోక్తి కాదు. నేటి స్వాతంత్ర్య దినోత్సవ సంతోష వేడుకల సమయంలో దేశాన్ని పలు సంక్లిష్ట సమస్యలు చుట్టుముడుతూ అభివృద్ధి నిరోధకాలుగా నిలుస్తునే ఉన్నాయి. దేశవ్యాప్తంగా అవినీతి మహమ్మారిలు విస్తరించడం, అధిక జనాభా విస్పొటనం, సురక్షిత నీరు ఇంకిపోవడం, వెర్రితలలు విసురుతున్న సామాజిక మాధ్యమాలు, రాక్షస నీచ రాజకీయాలు, నిరుద్యోగ దయ్యం, నిరక్షరాస్యత సంక్షోభం, కార్బన్ ఉద్గారాల చీకట్లు, పారిశుద్ధ్య కంపు, ప్రజారోగ్య తరుగు, పేదరిక సింద్రోమ్, పలుచబడుతున్న సుపరిపాలనలు, రెచ్చిపోతున్న ప్రపంచీకరణ భూతం, భావ/పర్యావరణ కాలుష్య కోరలు విస్తరించడం, గాల్లో దీపాలైన మహిళా భద్రత, రెచ్చి పోతున్న అసమానతల భూతం, ఉత్తదవుతున్న ఉన్నత విద్య కలలు, మౌలిక వసతుల లోటు, రైతుల వెతలు, కూడు గూడు గుడ్డ కోసం హాహాకారాలు, శ్రమ దోపిడి శాపాలు, వలసల వెతలు లాంటి పలు తీవ్రమైన సమస్యలతో భరతమాత అనారోగ్యం పాలవుతున్నది. దీనికి తోడుగా కులాల కుళ్లు, మతాల మంటలు, ప్రాంతీయ గోడలు, ఉగ్రవాదుల ఉన్మాదాలు, భాషాదురభిమానాలు, మత్తులో తూగుతున్న యువత, వరకట్న పిశాచాలు, స్వార్థ పరంపరల ఊడలు, బడుగుల బహు వేదనలు, అనైతిక రాజకీయాలు, అత్యాచార హత్యల విష శృంఖలాలు, మానవ హక్కుల ఉల్లంఘనలు, లింగ భేదభావాలు, బక్కచిక్కిన బాలలు, స్థూలకాయ సుందరులు, విలువల పతనాలు, ప్రలోభాల వరదల ఎన్నికలు లాంటి గంభీరమైన సంక్లిష్ట సామాజిక సమస్యలతో భారతం సతమతం అవుతున్నది. రాజ్యాంగ రచనకు ఏర్పాటు చేసిన కమిటీకి డా: బి ఆర్ అంబేద్కర్ అధ్యక్షత వహించగా సభ్యులుగా డా: రాజేంద్ర ప్రసాద్?, కె యం మున్షీ, మహమ్మద్? షాదుల్లా, మాధవరావు, గోపాల స్వామి అయ్యంగార్ లాంటి దిగ్గజాలు రాజ్యాంగ రచనలో భాగస్వాములైనారు. స్వాతంత్ర్య పోరాటంలో జీవితాలను అర్పించిన మహా దేశభక్తులను స్మరించుకుంటూ, నేటి సమస్యలను ఆకలింపు చేసుకుంటూ, విశ్వ వేదికపై భారత త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించడానికి ప్రతి ఒక్కరు కంకణబద్ధులు కావడానికి సిద్ధపడదాం. మనం ఎదుగుతూనే సమాజ ఎదుగుదలకు సహకరిద్దాం. నవ్వుతూ నవ్వులను పంచుదాం. 2047 నాటికి "వికసిత్ భారత్" లక్ష్యాలను చేరుకొని 5 ట్రిలియన్ల ఎకానమీని సగర్వంగా సాధించి అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో ముందు వరుసలో నిలవడానికి ప్రతి ఒక్క భారతీయ పౌరుడు కృషి చేయాలి. నవ యువత నైపుణ్య శక్తిగా మారాలి. శిలాజ ఇంధనాలకు స్వస్తి పలికి సాంప్రదాయేతర ఇంధనాలను వినియోగించాలి. శాంతి స్థాపనలో పౌరులు భాగస్వాములు కావాలి. అసమానతల తొలగింపులో ముందడుగు వేయాలి. మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి. కులమత సామరస్యాన్ని పెంచి పోషించాలి. నైతికతను నమ్మి నడవాలి. అమ్మాయిలో అమ్మను దర్శించాలి. వ్యవసాయ రంగానికి ఊతం ఇవ్వాలి. అక్షరాస్యతను పరిపూర్ణం చేయాలి. అంతర్జాల వలలో చిక్కకుండా తెలివిగా వినియోగించుకోవాలి. అసాధ్యాలను సులభంగా సుసాధ్యాలు చేయాలి. 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభవేళ పౌరసమాజం సత్కార్యాల సాధనకు సత్వరమే భరతమాత బిడ్డలు ప్రతిజ్ఞ చేయాలి.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, ఇంటి ఇంటి సర్వే నిర్వహించాలి





**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను ఆకస్మిక తనిఖీ**

**ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి:జిల్లా కలెక్టర్ శశాంక**

**రంగా రెడ్డి,ఆగస్టు 14(శాసన సభ ):** సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, ఇంటి ఇంటి సర్వే నిర్వహించి కేసులు గుర్తించాలని జిల్లా కలెక్టర్ శశాంక వైద్య అధికారులను ఆదేశించారు. బుధవారం శివరాంపల్లిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను జిల్లా కలెక్టర్ శశాంక ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు రాకుండా ఇంటి ఇంటి సర్వే నిర్వహించి కేసులు గుర్తించాలని, డాక్టర్లు అప్రమత్తత పాటించి సీజనల్



వ్యాధులు సోకాకుండ తీసుకోవలసిన జాగ్రత్తల పై ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య అధికారులను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులతో ముచ్చటించారు. వారికి అందుతున్న వైద్యము, మందుల గురించి అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ రూమును, ఫార్మసీ స్టోరును, డాక్టర్ల గదితోపాటు రోగులకు పరీక్షలు చేసే గదిని పరిశీలించారు. వచ్చిన వారికి సరైన వైద్యం అందించాలని డాక్టర్లకు, సిబ్బందికి సూచించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత డాక్టర్లకు, సిబ్బందికి సూచించారు. టెస్టులు నిర్వహించి వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ తనిఖీలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర రావు, తహశీల్దార్ రాములు, డాక్టర్లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# ఆదర్శ పాఠశాలలో పంద్రాగస్టు ఆటల పోటీలు





**క్రీడాపోటీలు ప్రారంభించిన చింతపల్లి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ రైస్ ఉన్నిసా బేగం**

**చింతపల్లి, ఆగస్టు 14 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** చింతపల్లి ఆదర్శ పాఠశాలలో పంద్రాగస్టు వేడుకలను పురస్కరించుకొని విద్యార్థిని, విద్యార్థులకు గత మూడు రోజులుగా రకరకాల ఆటల పోటీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో చింతపల్లి ఆదర్శ పాఠశాలలు ప్రిన్సిపల్ రైస్ ఉన్నీసా బేగం ఆధ్వర్యంలో సోమావారం విద్యార్థులకు క్రీడ పోటీలను ప్రారంభించారు. పిఇటి సరిత ఆధ్వర్యంలో విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, రన్నింగ్,వాలీబాల్, క్విజ్ పోటీలు, అదేవిధంగా పాటల పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు పంద్రాగస్టు రోజున జాతీయ పతాకం ఆవిష్కరించిన అనంతరం బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని ప్రిన్సిపల్ రైసున్నిసా బేగం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గౌతమ్, వెంకన్న, శ్రీనివాస్, రామ్ చందర్, ఆంజనేయులు,సునీల్, కవిత, ఉషారాణి, ఉమాదేవి, సృజన తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**అడవి శ్రీరాంపూర్ జడ్పీహెచ్ఎస్ ప్రహారీ గోడ మరమ్మత్తులకు ప్రతిపాదనలు రూపొందించాలి**

**ముత్తారంలో మహిళా సంఘాలచే ఏర్పాటు చేసిన మిల్క్ పార్లర్ ప్రారంభం**

**ముత్తారం మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**మంథని :** ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని వినియోగించుకొని మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి విస్తృతంగా పర్యటించారు. ముత్తారం మండలంలోని మైదంబండ గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అడవి శ్రీరాంపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలల్లోని తరగతి గదులలో విద్యాబోధనను తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థుల ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అడవి శ్రీరాంపూర్ జడ్పీహెచ్ఎస్ ప్రహారీ గోడ మరమ్మత్తులకు అవసరమైన అంచనాలను రూపొందించి ప్రతిపాదనలు సమర్పించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అడవి శ్రీరాంపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలోని విద్యార్థులకు కలెక్టర్ టీ షర్ట్ లు అందజేశారు.

ముత్తారం మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద శ్రీ రాజమాత గ్రామ సంఘం ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన శ్రీయాన్ మిల్క్ పార్లర్ ను కలెక్టర్ ప్రారంభించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద స్వశక్తి మహిళా సంఘాలకు బ్యాంకు ద్వారా రుణాలు అందజేసి వారి వ్యాపార యూనిట్ల ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.

జిల్లాలో 12 రకాల వివిధ వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు మహిళలకు అవసరమైన సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తున్నామని, మహిళా సంఘాలచే మీసేవ కేంద్రాలు ఆహార శుద్ధి కేంద్రాలు, పౌల్ట్రీ యూనిట్ మొదలగు వివిధ వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద లక్షా 90 వేల రుణం తో ముత్తారంలో మిల్క్ పార్లర్ ఏర్పాటు చేశామని, దీనినే సమర్థవంతంగా నిర్వహించుకొని మహిళలు ఆర్థికంగా తమ కాళ్ళ మీద తాము నిలవాలని అయన సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ అవకాశాలను వినియోగించు కుంటూ మహిళలు ఆర్థిక స్వలంబ సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం ముత్తారం మండలంలో ఖమ్మంపల్లి గ్రామంలో ఇటీవలే ప్రారంభించిన ఇసుక రీచ్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ రాథోడ్, మైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, ముత్తారం ఎంపీడీవో జి.లలిత, మండల పంచాయతీ అధికారి బి కిరణ్ ,పంచాయతీ రాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం.వరలక్ష్మి, ఎడిఎం డి .పద్మ, సంబంధిత అధికారులు, తదితరులు

## ఖమ్మంలో దారుణం

**మనవడిని అమ్మేసిన నాయనమ్మ**

**పోలీసుల జోక్యంతో కథ సుఖాంతం**

**ఖమ్మం :** ఖమ్మం జిల్లాలో దారుణం జరిగింది. దత్తత పేరుతో బాలుడిని అమ్మిన నాయనమ్మ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఖమ్మం నగరం నిజంపేటకు చెందిన పందుల సాయి, స్వప్న 2021లో ప్రేమించి పెళ్లి చేసుకున్నారు.ఈ దంపతులకు 2022 డిసెంబర్ లో బాబు పుట్టాడు. బాబు పుట్టిన నెల రోజులకే 2023 లో సాయి రోడ్డు ప్రమాదంలో మరణించాడు ..ఆతరువాత. నాయనమ్మ నాకు వున్న ఒక్క కొడుకు చనిపోయాడు. ఈ బాబును నాకు ఇవ్వు నా కొడుకును మనవడిలో చూసుకుంటా అని చెప్పి స్థానిక 42 డివిజన్ కార్పొరేటర్ భర్త శేషగిరి రావు సమక్షంలో బలవంతంగా దత్తత కు ఒప్పించారు. అయితే 10 రోజులు గడవక ముందే మీ అత్త వేరే వారికి దత్తత ఇస్తుంది అట వచ్చి సంతకం పెట్టీ పో అని శేషగిరి రావు చెప్పారు. మా అత్త పెంచుకుంటుందని దత్తత స్వీకరించింది. మళ్లీ వేరే వాళ్లకు ఇవ్వటం ఏమిటి అనే ప్రశ్నించిన స్వప్న దాంతో ఆడబిడ్డ భర్త శేషగిరిరావు అమ్మాయిని సంతకం పెట్టాలని ఒత్తిడి చేయడం జరిగింది. ఆ బాబును చూపెట్టండి అని అడిగిన చూపెట్టడం లేదు నా బాబుని వేరే వాళ్లకు అమ్మినట్టు తెలిసింది.ఇదే విషయం అడుగుతే ముందు సంతకం పెట్టు. నువ్వు ఎక్కడైనా దిక్కున్న దగ్గర చెప్పుకో అని బెదిరించడం జరిగింది. నా బాబు నాకు కావాలి అని రోదిస్తున్న తల్లి స్వప్నతీరు పలువురిని కంటతడి పెట్టించింది. పోలీసుల రంగప్రవేశం చేసి ఈ రోజు బాబును తెప్పించిన అత్త నాగమణి, పోలీస్ స్టేషన్లో తల్లి స్వప్న బాబును లాక్కునేందుకు కొంత పెనుగులాట జరిగింది. చివరకు బాబును శిశు సంక్షేమ అధికారులవద్ధకు పంపి వారి సమక్షంలో తల్లికి అప్పజెప్పరు.

## బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు ఆపాలి



**తుర్కయంజాల్,ఆగస్టు14(శాసన సభ ):** బంగ్లాదేశ్‌లో నెలకొన్న హింసాత్మక పరిస్థితుల్లో హిందువులపై జరుగుతున్న నర మేధాన్ని నిరసిస్తూ బుధవారం తుర్కయంజాల్ కూడలి లో తుర్కయంజాల్ మున్సిపాలిటీ హిందూ పరిరక్షణ సమితి నాయకులు బచ్చిగళ్ల రమేష్ ఆధ్వర్యంలో వివిధ పార్టీ నాయకులతో కలసి భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబంగ్లాదేశ్‌లో హిందువులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. గత కొన్ని రోజులుగా బంగ్లాదేశ్‌లో ఆలయాలతో పాటు, హిందువుల ఇళ్లు దెబ్బతిన్నాయని ఆరోపించారు. మానవ హక్కులు హరించి వేస్తున్నా లౌకిక వాద శక్తులు స్పందించక పోవడం బాధాకరం అన్నారు హిందువుల పై జరుగుతున్న దాడులను ప్రపంచ దేశాలు ఖండించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని బంగ్లాదేశ్ లోని హిందువులకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కళ్యాణ్ నాయక్, నాయకులు,కరుణాకర్, నర్సింహా గౌడ్,నోముల కార్తీక్ గౌడ్,కొంతం యాదిరెడ్డి, నిరంజన్ రెడ్డి, మైలారం బాబు, ధనరాజ్, రాజిరెడ్డి,శ్రవణ్ కుమార్, రాములు, బలరాం, స్వామి గౌడ్,దాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## పిడిఎస్ బియ్యం పట్టివేత



**చింతపల్లి. ఆగస్టు 14 శాసనసభ న్యూస్:** ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు కలిగిన నిరుపేదలకు అందించే పిడిఎస్ రేషన్ బియ్యం అక్రమంగా బుధవారం ఏడు గంటల సమయంలో మల్లారెడ్డి పల్లి గ్రామ శివారులో వాహన తనిఖీ చేయుచుండగా%టూా7బ౧%3890 నెంబర్ గల వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 30 క్వింటాల పిడిఎఫ్ బియ్యాన్ని పక్కా సమాచారంతో చింతపల్లి పోలీసులు పట్టుకున్నారు. ఈ పిడిఎస్ బియ్యం ఎక్వాయిపల్లి, కడ్తాల్ మండలం, రంగారెడ్డి జిల్లాకు చెందిన జెనిగల మహేష్, అనే వ్యక్తి వాహనాన్ని పట్టుకొని ఈ బియ్యం ఎక్కడి నుంచి తీసుకొస్తున్నారని ప్రశ్నించగా సమాధానం ఇవ్వకపోవడంతో చింతపల్లి ఎస్సై బి, యాదయ్య సిబ్బందితో పిడిఎస్ బియ్యం తరలిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు ఎంసిసి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**ఎం సి సి క్రికెట్ టోర్నీని ప్రారంభించనున్న దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్**

**చింతపల్లి ఆగస్టు 14, శాసనసభ న్యూస్ ప్రతినిధి** 2024-ఆగస్టు 15వ తేదిన (గురువారం) జరగబోయే ముక్కోణపు ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నీకి ముఖ్య అతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ విచ్చేయుచున్నారు . టోర్నీకి సహకరించిన దాతలు లింగంపల్లి చంద్రప్రకాశ్, కొమిరిశెట్టి వినోద్ కుమార్,ఎల్లెంకి వికాస్, ఎండి . జహంగీర్, వీరమల్ల.యాదయ్య సేట్, మూడు టీమ్స్ కి టీషర్టులు బహూకరించిన వారిలో ఎండి యాసిన్ బాబా, గోవిందు యాదగిరి, బిజె యాదవ్ దాతలందరికి ఎం. సి.సి క్రికెట్ టీమ్ తరుపున ధన్యవాదాలు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా క్రీడాకారులకీ గ్రౌండ్ ధాత నల్ల రఘుమారెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. టోర్నీ నీ దిగ్విజయంగా పూర్తి చేయాలని , 10 టెన్నిస్ బాల్స్ స్పాన్సర్ గా చెనమోని రాములు చేశారు.ఎం సిసి గ్రూప్ తరుపున ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు.

## ముగిసిన సీఎం విదేశీ పర్యటన

**విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం పలికిన పలువురు ప్రజా ప్రతినిధులు**



**ఇబ్రహీంపట్నం ఆగస్ట్ 14 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** విదేశీ పెట్టుబడులే లక్ష్యంగా సాగిన అమెరిక, దక్షిణ కొరియా విదేశీ పర్యటన అనంతరం హైదరాబాద్ చేరుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు బుధవారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,ఎంపి మల్లు రవి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి,ప్రకాష్ గౌడ్ , చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, ప్రభుత్వ సలహాదారుడు(ప్రోటోకాల్) హర్కర వేణుగోపాల్ రావు, తెలంగాణ రోడ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి.

## రోడ్డుకి ఇరువైపులా నిలుపుతున్న వాహనాలు



లఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఇబ్రహీంపట్నం చౌరస్తా నుండి పాత బస్టాప్ కి వెళ్లి దారిలో ఇష్టానుసారంగా రోడ్డుకి ఇరువైపులా నిలుపుతున్న వాహనాలు. పాత బస్టాప్ కు వెళ్ళేదారిలో బస్సులు ఇరుకు దారిలో వెళ్ళలేక ఇబ్బందులు పడుతున్న ఆర్టీసీ సిబ్బంది. తప్పనిసరిగా పాత బస్టాపుకు వెళ్లాలని ఆర్టీసీ సిబ్బందిపై ఒత్తిడి చేస్తున్న అధికారులు. రోడ్డుకు ఇరువైపులా “పార్కింగ్ ఇలా ఉంటే మేము వెల్లేది ఎలా?అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న ఆర్టీసీ సిబ్బంది.

# భారతదేశానికి అర్ధరాత్రే స్వతంత్రం ఎందుకు వచ్చింది?


**చింతపల్లి ఆగస్టు 14, శాసనసభ న్యూస్ ప్రతినిధి:** బ్రిటీష్ పరిపాలన నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చేందుకు జరిగిన అనేకమైన పోరాటాల్లో ఎందరో దేశభక్తులు పాల్గొన్నారు. ప్రపంచ రాజకీయాల నేపథ్యంలోనూ, భారతీయ స్వాతంత్ర్య పోరాటాల ఫలంగానూ దేశానికి 1947 ఆగస్టు 14న అర్ధరాత్రి స్వాతంత్రం వచ్చింది ఎందుకు మన దేశానికి అర్ధరాత్రే స్వాతంత్ర్యం ప్రకటించారు..? ఎవరైనా ఆలోచించారా..? భారత దేశానికి స్వతంత్రం తెచ్చిన మహానుభావులు ఎందరో వీరిలో కొంతమంది అహింస విధానాన్ని ఎంచుకోగా.. మరికొందరు హింస విధానాన్ని ఎంచుకున్నారు. యువకుల దగ్గర నుంచి మొదలు వృద్ధుల వరకు స్వతంత్ర దేశం కోసం పోరాడిన వారే. 1857 సిపాయిల తిరుగుబాటు మొదలు 1947 ఆగస్టు 15 వరకు మరెందరో త్యాగ ఫలితమే.. స్వాతంత్రాన్ని తెచ్చిపెట్టింది. భారతదేశానికి స్వాతంత్ర దినోత్సవం ఎప్పుడు వచ్చింది అంటే.. ప్రతి ఒక్కరూ ఆగస్టు 15 వ తేదీ అర్ధరాత్రి 12 గంటల సమయంలో వచ్చిందని చెబుతారు. ఇక నిజానికి అర్ధరాత్రి స్వాతంత్ర దినోత్సవం ప్రకటించడం వెనుక ఆంతర్యం ఏమిటో ఇప్పుడు చూద్దాం. ఆగస్టు 15వ తేదీన అర్ధరాత్రి 12 గంటల సమయంలో స్వాతంత్ర దినోత్సవం ఇవ్వడానికి ముఖ్య కారణం ఏమిటంటే.. 1939 నుండి 1945 వరకు రెండవ ప్రపంచ యుద్ధం జరిగింది. 1942 వ సంవత్సరం లోనే భారతదేశానికి స్వతంత్రం ఇవ్వాల్సి ఉంది. కానీ రెండవ ప్రపంచ యుద్ధం ఇంకా ముంగియకపోవడం వల్ల రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన వెంటనే స్వాతంత్రం ప్రకటించాలి అనుకున్నారు. ఇక ఈ సమయంలోనే బ్రిటన్ లో ఎన్నికలు జరుగుతున్నాయి. ఆ ఎన్నికల్లో లేబర్ పార్టీ అధికారంలోకి వచ్చింది. వీరు ఇచ్చిన హామీలలో భారతదేశానికి స్వతంత్రం ఇవ్వాలనే హామీ కూడా ఉందని, అయితే అది ఎప్పుడు ఏ సమయంలో ఇస్తారని చెప్పకపోవడంతో.. మరో రెండు సంవత్సరాల పాటు వాయిదా పడింది. అలా చివరికి 1947 వ సంవత్సరంలో ఆల్ ఇండియా ముస్లిం లీగ్ నాయకుడు "మహమ్మద్ అలీ జిన్నా" భారతదేశం నుండి పాకిస్తాన్ ని వేరు చేయాలని నిర్ణయించుకున్నాడు. ఈ ప్రక్రియకు దాదాపుగా మూడు నెలలు పట్టింది. రెండవ ప్రపంచ యుద్ధంలో జపాన్ దేశం బ్రిటన్ దేశంలో లొంగిపోయి రెండు సంవత్సరాలు అయిన సందర్భంగా మరియు అప్పటి ఫార్మర్ "వైజోల్ ఆఫ్ ఇండియా" లూయిస్ మౌంట్ బట్టెన్ ..తన లక్కీ నెంబర్ 15 కాగా, అదే రోజున భారత దేశానికి స్వాతంత్ర్యం ఇవ్వాలని బ్రిటిష్ ప్రభుత్వం చూసింది. కానీ ఆ రోజునే భారతదేశానికి స్వతంత్రం ప్రకటించడానికి మన శాస్త్రజ్ఞులు, పండితులు ఒప్పుకోలేదు. దీనికి బదులుగా మరొక తేదీన స్వాతంత్రాన్ని ఇవ్వాలని కోరారు మన భారతీయులు. కాని దీనికి మౌంట్ బట్టెన్ ఒప్పుకోలేదు. కానీ మన భారతీయులు 15 తేదీనే ఒప్పుకోవాల్సి వచ్చింది. కానీ మన భారతీయులు అర్ధ రాత్రి పన్నెండు గంటల సమయంలోనే స్వాతంత్రం ఇవ్వాలని కోరుకున్నారు. కారణం భారతీయ పండితులు ఆ సమయంలో మంచి గడియలు ఉన్నాయని, ఆ సమయంలో స్వాతంత్రం వస్తే ఇక ఎప్పటికీ మన భారతదేశం స్వతంత్ర దేశంగానే జీవిస్తుందన్న కారణంతో ఆ సమయంలోనే స్వతంత్రం ఇవ్వాలని కోరుతున్నారు. ఇక దీనికి మౌంట్ బట్టెన్ ఒప్పుకోగా.. అందుచేతనే మనకు సరిగ్గా 1947 వ సంవత్సరం ఆగస్టు 15 అర్ధరాత్రి 12 గంటలకు స్వతంత్రం వచ్చింది. అందుకే భారతీయ సంస్కృతి ఫరిడ విల్లుతుంది. కనుక ప్రతి ఒక్క భారతీయుడు ధర్మాన్ని కాపాడాలి అది మనలను కాపాడుతుంది.



పసునూరు వెంకటేష్
సీనియర్ జర్నలిస్ట్..
శాసన సభ దిన పత్రిక
నెట్ వర్క్ ఇంచార్జ్




LOTUS LAP
PUBLIC SCHOOL
TURKAYAMJAL
Affiliated to CBSE. No: 3630345
AN ISO9001:2008 CERTIFIED SCHOOL
25 YEARS SILVER JUBILEE
KNOWLEDGE PARTNER UNIVERSITY OF CAMBRIDGE
HAPPY Independence DAY
"Wishing you a day filled with pride and love for our country. Happy Independence Day!"
MR. A SRINIVAS REDDY., CHAIRMAN


15th August
HAPPY INDEPENDENCE DAY
INDIA
15 AUGUST
INDEPENDENCE DAY
నేడు స్వాతంత్ర్య దినోత్సవం
దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ..
దేశ ప్రజలందరికీ
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
Ex MPP, మర్రిగూడెం


ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా
MCC ఫ్రెండ్లీ ముక్కోణపు క్రికెట్ టోర్నమెంట్
వేదిక : చింతపల్లి (మోడల్ స్కూల్ పక్కన) తేది : 15-08-2024
ఆత్మీయ అతిధులు
శ్రీ నల్ల రఘుమారెడ్డి గారు
(ఛైర్మన్)
కర్మన్‌ఘాట్ ఆంజనేయ స్వామి దేవస్థానం
శ్రీ లింగంపల్లి చంద్రప్రకాశ్ గారు
ప్రైజ్ మనీ దాత 10116/-
శ్రీ కొమిరిశెట్టి వెంకటయ్య గారు
ప్రైజ్ మనీ దాత 5116/-
ముఖ్య అతిథి
శ్రీ నేనావత్ బాలునాయక్ గారు
దేవరకొండ శాసనసభ్యులు
శ్రీ బి.జె.యాదవ్ గారు
జెర్సీ దాత (MCC-Aటీం)
శ్రీ యండి.యాసిన్ బాబా గారు
జెర్సీ దాత (MCC-Bటీం)
శ్రీ గోవిందు యాదగిరి గారు
జెర్సీ దాత (MCC-Cటీం)
మహా అన్నదాన కార్యక్రమం 1:30pm
శ్రీ వీరమల్ల యాదయ్య గారు
రైస్ దాత
శ్రీ ఉప్పల యాదయ్య గారు
చికెన్ దాత
శ్రీయండి.జహంగీర్ గారు
వాటర్ దాత
శ్రీ ఎల్లంకి వికాస్ గారు
టెంట్ దాత

## ట్యాబ్ అసెస్మెంట్ ద్వారా ఇబ్బందులను ఎదుర్కొంటున్న విద్యార్థులు,టీచర్లు

**ఆన్లైన్ పరిజ్ఞానం లేనందున ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు.**

**ఆన్లైన్ అసెస్మెంట్ టెస్టుల ద్వారా చదువులకు దూరం అవుతున్న విద్యార్థులు.**

**ఆవేదన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు మరియు తల్లిదండ్రులు.**

**తుగ్గలి :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల యందు విద్యనభ్యసిస్తున్న పదవ తరగతి విద్యార్థులు ట్యాబ్ అసెస్మెంట్,సీబీఎస్సీ సిలబస్ ల ద్వారా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు పలువురు విద్యార్థులు,తల్లిదండ్రులు తెలియజేస్తున్నారు.ప్రస్తుతం తుగ్గలి మండలం పరిధిలో జొన్నగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు, పెండేకల్ ఆర్.ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు మరియు కస్తూరిబా పాఠశాలల యందు మాత్రమే విద్యార్థులు సీబీఎస్సీ సిలబస్ విద్యను అభ్యసిస్తున్నారు.ఈ సీబీఎస్ఈ పాఠశాలల యందు నిర్వహించే అసెస్మెంట్ టెస్టుల ద్వారా,ట్యాబ్ లలో ఆన్లైన్ పరీక్షలు రాయడంపై అవగాహన లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు విద్యార్థులు మరియు తల్లిదండ్రులు తెలియజేస్తున్నారు. అదేవిధంగా మారుమూల ప్రాంతాలలో ఇంగ్లీష్ పరిజ్ఞానం లేక,ఈ సిలబస్ పై సరైన అవగాహన లేక ఈ సెంట్రల్ సిలబస్ అభ్యసించడం కష్టతరమవుతుందని విద్యార్థులు తెలియజేస్తున్నారు.విద్యార్థులలో ఉండే ప్రతిభను వెలికితీయడానికి ప్రభుత్వం ఈ ఆన్లైన్ పరీక్షలను నిర్వహిస్తుంది.కానీ ఈ ఆన్లైన్ పరీక్షలు రాయడానికి కావలసిన ట్యాబులు సక్రమంగా పనిచేయడం లేదని,ట్యాబులలో ఆన్లైన్ పరీక్ష రాయడంపై విద్యార్థులకు అవగాహన లేక వారు ఇబ్బందులకు గురవుతున్నట్లు తల్లిదండ్రులు తెలియజేస్తున్నారు. పెండేకల్ ఆర్.ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు 147,జొన్నగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు 146 మంది పదవ తరగతి విద్యార్థులు సీబీఎస్సీ విద్యను అభ్యసిస్తున్నారు. పాఠశాలల యందు ఆన్లైన్ పరీక్షలు నిర్వహించడానికి సరైన ట్యాబులు లేక, సరైన ఇంటర్నెట్ వసతి లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.విద్యను బోధించే ఉపాధ్యాయులకు కూడా ప్రభుత్వం ఆన్లైన్ పరీక్ష విధానంపై ఎటువంటి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయకుండా,నేరుగా విద్యార్థులకు ఆన్లైన్ పరీక్షలను నిర్వహించడం ద్వారా ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని తల్లిదండ్రులు తెలియజేస్తున్నారు.

## యూత్ కాంగ్రెస్ సభ్యత్వ నమోదు ప్రారంభం

**మంథని :** యువజన కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,దుద్దిల్ల శీనుబాబు ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్ ఆధ్వర్యంలో బుధవారం మంథని పట్టణంలో ప్రారంభించారు. మంథని పట్టణంలోని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నివాసంలో సమావేశాన్ని నిర్వహించి యూత్ కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎరుకల ప్రవీణ్ మాట్లాడుతూ గ్రామ గ్రామాన యూత్ కాంగ్రెస్ సభ్యత్వాలు అధిక మొత్తంలో నమోదు చేసి మంత్రి శ్రీధర్ బాబు,యువ నాయకులు శ్రీను బాబు బలపరిచిన అభ్యర్థులను తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ( అభ్యర్థి ) సీరియల్ నంబర్ 1, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బండ కిషోర్ రెడ్డి ( అభ్యర్థి ) సీరియల్ నంబర్ 43, యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్ ( అభ్యర్థి ) సీరియల్ నంబర్02, యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నూకల కమల్ ( అభ్యర్థి ) సీరియల్ నంబర్ 06, మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్ ( అభ్యర్థి )సీరియల్ నంబర్ 03, మంథని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ ( అభ్యర్థి ) సీరియల్ నంబర్ 02 లను బూత్ స్థాయి నుండి అధిక సంఖ్యలో యూత్ కాంగ్రెస్ సభ్యత్వాలు అధిక సంఖ్యలో నమోదు చేసి ఈ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించగలరాని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఆర్ల నాగరాజు, ఎరుకల రమేష్, ఆర్ల జ్ఞాని లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు వచ్చేవరకు వెన్నంటే ఉంటా

**నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్**

**జగిత్యాల :** జగిత్యాల జర్నలిస్టులు ఇళ్ల స్థలాలు పొందే వరకు వారి వెన్నంటే ఉంటానని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ అన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధన కోసం గత 12 రోజులుగా నిరవధిక నిరసన దీక్ష చేపట్టిన జర్నలిస్టులు బుధవారం దీక్షా స్థలంలో వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించి తమ నిరసనను తెలిపారు. జర్నలిస్టుల దీక్ష శిబిరానికి ఎంపీ ధర్మపురి అరవింద్ సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు..ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ మాట్లాడుతూ తాను రాజకీయల్లోకి వచ్చిన నాటి నుండి ఇళ్ల స్థలాల కోసం జగిత్యాల జర్నలిస్టుల డిమాండ్ వినిపిస్తుందన్నారు. జర్నలిస్టులు కొత్తగా అడిగింది ఎం లేదని గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టులకు హామీ